بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

| | |
|---|---|
| **సంపాదకులు:** | సంపుటి |
| సయ్యద్ రసూల్ | 3 |
| నియాజ్ | సంచిక |
| **ఉపసంపాదకులు:** | 27 |
| ముహమ్మద్ | వార్షిక చందా |
| అక్బర్ | 500/-రూ॥ |

www.akhbarbadrqadian.in

05 జూన్ 2018, 20 షవ్వాల్ 1439 హి.ఖ, 05 వఫా 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَمَا تَفْعَلُوْا مِنْ خَيْرٍ يَّعْلَمْهُ اللّٰهُ ؕ
وَتَزَوَّدُوْا فَاِنَّ خَيْرَ الزَّادِ التَّقْوٰى ؗ
وَاتَّقُوْنِ يٰۤاُولِى الْاَلْبَابِ

“ మీరు ఏ సత్కార్యములు చేసినను అల్లాహ్ తెలుసుకొనును. యాత్రకు కావలసిన సామాగ్రిని ప్రోగు చేసుకొనుడు. నిశ్చయముగా ధర్మమే నముచితమైన సామాగ్రి. ఓ వివేకవంతులారా! నాకు భయపడుము. నాకు మాత్రమే భయపడుము. **(బఖ్రహ్ :198)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**మీరు స్వీకరించబడుటకు మీ నాలుకలను, కన్నులను, చెవులను పవిత్రముగా చేసుకొని అతని వద్దకు నిర్మల హృదయులై పరుగెత్తుము. అల్లాహ్ ఒక్కడే, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ప్రవక్త. అతడు కాతముల్ అన్బియా, అందరిలో గొప్పవాడని నమ్ముమని అల్లాహ్ కోరిక.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మీరు స్వీకరించబడుటకు మీ నాలుకలను, కన్నులను, చెవులను పవిత్రముగా చేసుకొని అతని వద్దకు నిర్మల హృదయులై పరుగెత్తుము. అల్లాహ్ ఒక్కడే, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ప్రవక్త. అతడు కాతముల్ అన్బియా, అందరిలో గొప్పవాడని నమ్ముమని అల్లాహ్ కోరిక. అ తరువాత అతని ప్రతి బింబముగా ఎన్ను కొనిన వానిని తప్ప మరొక సందేశహరుడు లేడు. ఏసుక్రీస్తు మరణించెనని నిశ్చయముగా తెలుసుకొనుడు. అతని సమాధి కాశ్మీరులోని కానియార్ వీధిలో గలదు. అల్లాహ్ తన పవిత్ర గ్రంథము నందు ఈ వార్త నిచ్చివునాడు. హజ్రత్ ఏసు క్రీస్తు గొప్పదనమును నిరాకరించను. మహమ్మదీ మసీహ్ మూసా మసీహ్ కన్న గొప్పవాడని అల్లాహ్ తాలా నాకు తెలిపినాడు. నేను మరియమ్మ కుమారుడు ఏసును చాలా ఆదరింతును. మరియమ్మ కుమారుడు ఇస్రాయిల్ పరంపరలో కాతముల్ ఖులఫాగా ఉన్నట్లుగానే నేను ఇస్లాంలో కాతముల్ ఖులఫాను. మూసా పరంపరలో ఏసు మసీహ్‌గా నుండెను. ముహమ్మదీ పరంపరలో నేను మసీహ్‌ను. అతని నామము గలవాడను కనుక నేనతనిని ఆదరింతును. నేను ఏసును ఆదరించనని, గౌరవించనని ఎవడేని బూటకమాడినచో అతడు మోసగాడు. అబద్ధమాడు వాడు.

మేము బైఅత్ (ప్రమాణము) చేసినది చాలని భావించడము తగదు. అల్లాహ్ మీ హృదయ అంతర్గతము నెరుగును. దాని ప్రకారమే మీతో వ్యవహరించును. జాగ్రత్తా! పాపమొక పాషాణము దానికి అలవాటు పడకుము. అల్లాహ్‌కు అవిధేయత తెలుపడము దుర్మరణముతో సమానం. మీకు బలము లభించుటకు ప్రార్థించుము. ప్రార్థించునప్పుడు సర్వాధికారములు అల్లాహ్‌కేనని భావించని వాడు నా వర్గములోని వాడు కాదు. బూటకాలను, కపట మోసాలను వీడనివాడు నా వర్గములోని వాడు కాడు, ప్రపంచ భోగభాగ్యాల యందు మునిగి పరలోకమును పూర్తిగా విస్మరించినవాడు నా వర్గములోని వాడు కాడు. మధ్యపానము, జూదము, కామము, లంచము మొదలగు వ్యసనములకు దూరముండని వాడు నా వర్గములోని వాడు కాడు, ఐదు ప్రార్థనలను నియమ నిబంధనల ప్రకారము సలుపని వాడు నా సంఘములోని వాడు కాడు. ప్రార్థనలు చేయనివాడు వినయ విధేయతలతో అల్లాహ్‌ను ధ్యానించనివాడు నా వర్గములోని వాడు కాడు. తమ తల్లిదండ్రులను ఆదరించనివాడు, నిషేధింపబడని, ఖుర్ఆన్‌కు విరుద్ధముకాని వారి మాటలను విననివాడు, వారు జీవించు వరకు వారి సేవ చేయనివాడు నావర్గములోనివాడు కాడు.

ఇరుగు పొరుగు వారికెట్టి మేలు చేయనివాడు నా వర్గములోని వాడు కాడు. కపటమునుపయోగించి నిందితుని క్షమించగోరని వాడు నా వర్గములోని వాడు కాడు. పతితుడు, పతిత నా వర్గములోని వారు కారు. నన్ను మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్‌గా నమ్మని వాడు నా వర్గములోని వాడు కాడు. ధర్మబద్ధమైన అంశాలలో నన్ననుసరించని వాడు, వ్యతిరేకుల వర్గముల నందుండి వారి మాటలు విని తలలూపు వాడు నా వర్గములోని వాడు కాడు. పతితుడు, అబద్ధమాడువాడు, త్రాగుబోతు, దొంగ, జూదరి, హంతకుడు, నమ్మకద్రోహి, లంచగొండి, అన్యాయుడు, మోసగాడు, వారి సహచరుడు, తన సోదర, సోదరీమనులను అవనిందలకు గురి చేయువాడు, తమ దుష్కార్యములపై పశ్చత్తాప పడనివాడు నా వర్గములోని వాడు కాడు.

ఇవన్నియు విషపూరితములు. వీటిని మ్రింగి మీ రెలాగు బ్రతకలేరు. వెలుగు, మబ్బులు ఒక చోట కూడలేవు. సహృదయులకు లభించు శుభములు అల్లాహ్‌తో కపటమాడు వాడు పొందలేడు. సహృదయులు, కపటములేని వారు ఎంతో అదృష్టవంతులు, వారు చేసిన ప్రతిజ్ఞ వలన అల్లాహ్ వారిని నాశనము చేయడు. వారిని నిందల పాలు చేయడు. వారు అల్లాహ్ దాసులు. అల్లాహ్ వారి ప్రభువు. వారు ఆపదల నుండి కాపాబడుదురు. వారు అల్లాహ్ సన్నిధిలో నున్నవారు. అల్లాహ్ వారి సహాయకుడు. వారిని దండించు శత్రువు అవివేకుడు, మూర్ఖుడు. అల్లాహ్‌ను విశ్వసించిన వాడెవడు?. ఇట్టివారే అల్లాహ్‌ను విశ్వసించువారు. ఒక మోసగానిని, కపటము గల వానిని, జిత్తులమారిని గురించి చింతించువాడు కూడ అవివేకుడు. వాడు కూడ నాశనమగును. భూమ్యాకాశమును సృష్టించినప్పటి నుండి అల్లాహ్ సజ్జనులను, పుణ్యాత్ములను నాశనము చేయుట జరుగలేదు. వారి కొరకు గొప్ప కార్యములు చేసి చూపెను. ఇప్పుడు కూడ చూపును.

అల్లాహ్ గొప్ప విశ్వాస పాత్రుడు. విశ్వాస పాత్రుల కొరకు అతడు అద్భుత కార్యములొనరించును. ప్రపంచము వారిని కబళించగోరును. శత్రువులు వారిని కోపగించుకొందురు. కాని వారి మిత్రుడు వారిని ప్రతి సంహారక కార్యము నుండి రక్షించును. అన్ని రంగాలలో వారికి జయమును ప్రసాదించును. అతనిని వీడని వాడు ఎంతో పుణ్యాత్ముడు. అదృష్టవంతుడు. మేము అతనిని విశ్వసించితిమి. మేము అతనిని గుర్తించితిమి. సర్వ ప్రపంచమునకు సర్వాధికారి.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 15-18).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అనగా ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది.

అల్లాహ్ తఆలా కృపానుసారము మనకు మరొక రమజాన్ మాసములో అడుగుపెట్టే అనుగ్రహము లభించుచున్నది. నిన్నటి నుండి ప్రారంభమైనది. ఈ మాసంలో ముస్లిములలోని అనేకులకు ఉపవాస దీక్షతో పాటు నమాజులు, తరావీహ్ సల్వవలెననే శ్రద్ధ కలగడం వలన అధికసంఖ్యలో మస్జిద్‌నకు వస్తుంటారు. మన మస్జిదులు కూడ సాధారణ రోజుల కంటే ఈ రోజులలోనే ఎక్కువ నిండుగా కనిపిస్తాయి.

అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుట, దుఆలను యాచించుటను గూర్చి కూడ వివరించడం జరిగింది. కాని వాటి అన్నింటి సారంశమును ఈ సూక్తిలో కేవలం ఒకే ఒక పదంతో తెలుపడమైనది అదే దైవభీతి. కావున ఈ రమజాన్ మాసంలో ప్రత్యేక శ్రద్ధను చూపుతూ అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరిస్తూ, అతనిని ఆరాధించుటకు ప్రయత్నించినచో తదుపరి రోజులలో కూడ ఎంతో సులువుగా ఆచరించుటకు అనుకూలత ఏర్పడును. రమజాన్‌లో మనము ధార్మికతను పొందుటకు ప్రయత్నింతుము లేదా ప్రయత్నించు వారమైనప్పుడు తమ ప్రార్థనల వైపు శ్రద్ధ కలుగును. ధార్మికతను అనుసరించుటకు ప్రయత్నించినప్పుడు ఉపవాసము కూడ వుందుము,

ఒక క్రైస్తవుడు లేదా ఒక నాస్తికుడు ఒక రకముగా చెప్పదలచినచో ఒక ముస్లిమేతరుడు ఒక ముస్లిం యువకుడిని ఇంటర్వ్యూ చేయగా, ఆ యువకుడు ఇలా సమాధానం ఇచ్చెను. నేను మా కుటుంబసభ్యులతో కలసి సహ్‌రి భుజించి ఉపవాస దీక్షను ప్రారంభించాను. క్రమం తప్పకుండా మా ఇంట్లో సహ్‌రి మరియు ఇఫ్తారీలను ఏర్పాటు చేస్తారు, మా తల్లిగారికి 64 సంవత్సరాలు, మధుమేహం గలదు, అయినా కూడ ఉపవాసము ఉంటుంది, అయినా కూడ మా కోసం ఎన్నో రకాల వంటకాలు ఇఫ్తారీ కోసం సిద్దం చేస్తారు. ఇప్పుడు మేము ఇంటికి వెళ్ళిన తరువాత ఎంతో ఇష్టముగా ఇఫ్తార్ చేస్తాము. మరల ఆ యువకుడు వాస్తవాన్ని ఈ విధముగా తెల్పినాడు. సామాజిక ఒత్తిడి వలన, కుటుంబ సభ్యుల వలన నేను ఉపవాసము ఉంటున్నట్లుగా వ్యవహరిస్తాను. ఉదయం నేను సహ్‌రీని కూడ భుజించాను. మధ్యాహ్నం చాపలతో తయారు చేసిన చిప్స్‌ను భుజించాను. ఇంగ్లాండ్‌లో నాలాగే కొన్ని వేల మంది యువకులు ఇలాంటి ఉపవాసాలనే పాటిస్తున్నారు.

ఇతరులను బాధించకుండా నాలుకను అదుపులో పెట్టుకోవాలని మాత్రమే ఆదేశము లేదు, స్వప్రదర్శన, తనను తానే ఇష్టపడు, దర్పనము కూడ పుణ్యములు, ధార్మికత నుండి దూరము చేయును. కావున ఇంతటి సూక్ష్మముగా మనము పరిశీలన చేసుకోవాలి. వారిట్లనిరి. గమనించండి! అల్లాహ్ తఆలా اِيَّاكَ نَعۡبُدُ అని బోధించెను. మానవుడు తన శక్తిని నమ్ముకొని అల్లాహ్ తఆలా నుండి దూరమయ్యే ప్రమాదముండెను, అందుకే వెంటనే اِيَّاكَ نَسۡتَعِيۡنُ ను నేర్పించెను.

అనగా నీటి సాంద్రత గల ప్రాంతమైనను, ఎడారి గల ప్రాంతమైనను దానిని గూర్చి దైవ గ్రంథములో గలదు. అనగా పవిత్ర ఖుర్‌ఆన్ ప్రతి సత్కార్యమును గూర్చి, ప్రతి దుష్కార్యమును గూర్చి విశదీకరించి తెలుపడమైనది. దానిని అనుసరించిన వారు తప్పకుండా సురక్షితముగా ఉండగలరు. మనము పవిత్ర ఖుర్‌ఆన్ నుండి సలహా తీసుకోవాలని ప్రయత్నించినచో మనకు తప్పకుండా పవిత్ర ఖుర్‌ఆన్ నుండి సలహా లభించును.

రమజాన్‌లో ధార్మికతతో ఉపవాసముంటుడకు, ప్రార్థన చేయుటకు, ఇతర హక్కులు చెల్లించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించును గాక! అన్ని విధాలా ఈ రమజాన్ జమాఅత్‌నకు, ముస్లిములకు కూడ శుభదాకమగును. ప్రపంచము కొరకు కూడ ప్రత్యేకంగా దుఆ చేయగలరు. పాకిస్తాన్‌లో జమాఅత్ పరిస్థితుల దృష్ట్యా రోజు రోజుకు కఠినత్వము పెరుగుచున్నది. అల్లాహ్ తఆలా శుభము కలిగించుగాక!

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 18 మే 2018 ( 18 హిజ్రత్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ

అనగా ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది.

అల్లాహ్ తఆలా కృపానుసారము మనకు మరొక రమజాన్ మాసములో అడుగుపెట్టే అనుగ్రహము లభించుచున్నది. నిన్నటి నుండి ప్రారంభమైనది. ఈ మాసంలో ముస్లిములలోని అనేకులకు ఉపవాస దీక్షతో పాటు నమాజులు, తరావీహ్ సల్వవలెననే శ్రద్ధ కలగడం వలన అధికసంఖ్యలో మస్జిద్‌నకు వస్తుంటారు. మన మస్జిదులు కూడ సాధారణ రోజుల కంటే ఈ రోజులలోనే ఎక్కువ నిండుగా కనిపిస్తాయి. నేను పఠించిన ఈ సూక్తి "విధించబడిన ఈ ఉపవాసముల ఉద్దేశము దైవభీతి" అని గుర్తుచేయడం కోసం ఈ మాసంలో ఎం.టి.ఏ లో పదే పదే వినిపించడమును కూడ మనము చూస్తూనే ఉన్నాము. గత ధర్మములో కూడ దైవభీతి ఉద్దేశముతోనే ఉపవాసములు విధించబడినవి. నేడు ఆయా ధర్మములను అనుసరించు వారిలో దైవభీతి లేదు, వారు వాటిని సరిగా అనుసరించడం లేదు, ఆయా ధర్మములు నేడు వాటి యదార్థ స్థితిలో కూడ లేవు. కాని ఇస్లాం ప్రళయ దినము వరకు కొనసాగునట్టి ఒక శాశ్వత ధర్మము. దాని బోధన శాశ్వతమైనది. నేడు ప్రపంచములోని ప్రతి చోట పవిత్ర ఖుర్‌ఆన్ తన యదార్థ స్థితిలో గలదు. దైవభీతిని అనుసరించే వారి కొరకు మార్గదర్శనము. లేదా దాని బోధనలను అనుసరించు వారు దైవభీతి పరులై ఉందురు. వారి కొరకు ఇది ఒక మార్గదర్శకము. చివరి కాలములో మన సంస్కరణ, పవిత్ర ఖుర్‌ఆన్ ప్రచురణ, దానిని ఆచరించుటకు శ్రద్ధ కలిగించేందుకు, మార్గము చూపేందుకు అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అవతరింపజేసెను. వారిని విశ్వసించే అనుగ్రహము మనకు అందించెను. ఉపవాస వాస్తవమును అర్థము చేసుకొనుట, దాని ఉద్దేశమును సాధించుటకు ప్రయత్నించుట అహ్మదీయులమైన మన ప్రత్యేక బాధ్యత. అనగా దైవభీతిని కలిగించుకొనుట, దైవభీతిలో ప్రగతి చెందుట. ఇదియే రమజాన్ ఉద్దేశము. ఈ సూక్తి తరువాతి సూక్తిలో ఉపవాసముల నిబంధనలు, వాటి వివరణను వివరించడం జరిగింది. అదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించుట, అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుట, దుఆలను యాచించుటను గూర్చి కూడ వివరించడం జరిగింది. కాని వాటి అన్నింటి సారంశమును ఈ సూక్తిలో కేవలం ఒకే ఒక పదంతో తెలుపడమైనది అదే దైవభీతి. కావున ఈ రమజాన్ మాసంలో ప్రత్యేక శ్రద్ధను చూపుతూ అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరిస్తూ, అతనిని ఆరాధించుటకు ప్రయత్నించినచో తదుపరి రోజులలో కూడ ఎంతో సులువుగా ఆచరించుటకు అనుకూలత ఏర్పడును. రమజాన్‌లో మనము ధార్మికతను పొందుటకు ప్రయత్నింతుము లేదా ప్రయత్నించు వారమైనప్పుడు తమ ప్రార్థనల వైపు శ్రద్ధ కలుగును. ధార్మికతను అనుసరించుటకు ప్రయత్నించినప్పుడు ఉపవాసము కూడ వుందుము, ఫలితముగా దుష్టత్వముల నుండి దూరముండు ఆలోచనలు కలుగును. అల్లాహ్ తఆలా ఆదేశాలను అన్వేషించి వాటిని ఆచరించుటకు శ్రద్ధ కలుగును. మనము దుష్టత్వముల నుండి దూరముండక పోయినచో అవి మనలను ప్రభావితం చేసేవి అయినను లేదా ఇతరులను కష్టపెట్టునవి అయినను వాటిని వీడినప్పుడే ఉపవాస లక్ష్యము

నెరవేరును. అలా కాకుండా వాటిని వీడనిచో ఉపవాస లక్ష్యము నెరవేరదు. ఇదియే దైవభీతి. ఉపవాసముండి కూడ మనలో అహంకారమున్నచో, తమ పనులు, తమ మాటలలో అనవసర గర్వమున్నచో, తన డప్పు తానే కొట్టుకొను అలవాటున్నచో, ప్రజలు తమను పొగడాలను కోరిక వున్నచో, తమ సిబ్బంది తమను ప్రశంసించుటను మనము ఆశించుచున్నచో, పొగిడిన వానిని ఇష్టపడడం, దానిని కోరుకోవడం ధార్మికత కాదు. ఉపవాసముండి వివాదము, కలహాలు, అసత్యము, అశాంతి నుండి మనము దూరముండనిచో ఇది ధార్మికత కాదు. ఉపవాసముండి ప్రార్ధనలు, దుఆలు, సత్కార్యములలో సమయము గడపనిచో ఇది ధార్మికత కాదు. ఉపవాస లక్ష్యము నెరవేర్చడం లేదు. రమజాన్‌లో దుష్టత్వములను వీడి, సత్కార్యములను అవలంభించుట ద్వారానే ఉపవాస లక్ష్యము నెరవేర్చినట్లగును. మానవుడు ఇందులో స్థిరత్వము పొందుటకు ప్రయత్నించినప్పుడే ఉపవాస ఉద్దేశమును పొందువాడగును. లేనిచో ఆకలితో వుండుట మాత్రమే అగును. మీరు ఈ ఉద్దేశములను పొందనిచో మీరు ఆకలి, దాహముతో వుండుట అల్లాహ్ తఆలాకు అవసరం లేదని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేసిరి. కొందరు ఉపవాసము పేరుతో మోసము కూడ చేస్తుంటారు. ఆకలితో కూడ ఉండరు. చూడడానికి ఉపవాసము ఉన్నామని చెప్పుకుంటారు. కాని వాస్తవానికి వారు ఉపవాసము ఉండరు. తమ ఆహారముపై అదుపు లేని వారే వీరు. వీరు కొన్ని గంటలు కూడ అల్లాహ్ తఆలా కొరకు తినకుండా, త్రాగకుండా ఉండుటకు ప్రయత్నించరు. ఇలాంటి వారు ఇతర విషయాలలో తమను తాము ఏవిధముగా అదుపులో ఉంచుకోగలరు. నిన్నటి విషయమే. ఉపవాసములను గూర్చి ఒక పత్రికవారు ఒక నివేదికను ప్రచురించారు. అందులో ఆ పాత్రికేయుడు ఇక్కడి వారు కేవలం ఇతరులకు చూపించుట కొరకే ఉపవాసములు ఉంటున్నారని, వాస్తవానికి వారికి ఉపవాసదీక్షల ప్రాముఖ్యతను గూర్చి ఏమియు తెలియదని తన అభిప్రాయమును వెల్లడించెను.

ఒక క్రైస్తవుడు లేదా ఒక నాస్తికుడు ఒక రకముగా చెప్పదలచినచో ఒక ముస్లిమేతరుడు ఒక ముస్లిం యువకుడిని ఇంటర్వ్యూ చేయగా, ఆ యువకుడు ఇలా సమాధానం ఇచ్చెను. నేను మా కుటుంబసభ్యులతో కలసి సహ్రీ భుజించి ఉపవాస దీక్షను ప్రారంభించాను. క్రమం తప్పకుండా మా ఇంట్లో సహ్రీ మరియు ఇఫ్తారీలను ఏర్పాటు చేస్తారు, మా తల్లిగారికి 64 సంవత్సరాలు, మధుమేహం గలదు, అయినా కూడ ఉపవాసము ఉంటుంది, అయినా కూడ మా కోసం ఎన్నో రకాల వంటకాలు ఇఫ్తారీ కోసం సిద్దం చేస్తారు. ఇప్పుడు మేము ఇంటికి వెళ్ళిన తరువాత ఎంతో ఇష్టముగా ఇఫ్తార్ చేస్తాము. మరల ఆ యువకుడు వాస్తవాన్ని ఈ విధముగా తెల్పినాడు. సామాజిక ఒత్తిడి వలన, కుటుంబ సభ్యుల వలన నేను ఉపవాసము ఉంటున్నట్లుగా వ్యవహరిస్తాను. ఉదయం నేను సహ్రీని కూడ భుజించాను. మధ్యాహ్నం చాపలతో తయారు చేసిన చిప్స్‌ను భుజించాను. ఇంగ్లాండ్‌లో నాలాగే కొన్ని వేల మంది యువకులు ఇలాంటి ఉపవాసాలనే పాటిస్తున్నారు.

కొంత మంది ఉపవాసాల విధానం ఇది. మరి కొందరు రోజంతా ఉపవాసమున్నను సరియైన రీతిలో నమాజులు, ప్రార్ధనల వైపు దృష్టి సారించరు. ఒకటి రెండు నమాజులు మాత్రమే చదువుతారు. అల్లాహ్ తఆలా ఆదేశించిన, నిషేధించన విషయముల వైపు దృష్టి సారించరు. మీరు ధార్మికత అవలంభించాలని అల్లాహ్ తఆలా ఆదేశించిన ఉద్దేశమును ఇటువంటి ఉపవాసములు పూర్తి చేయలేవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించిన తరువాత అల్లాహ్ తఆలా ఆదేశించిన విధముగా తమ ఉపవాసముల హక్కు చెల్లించు ప్రత్యేక బాధ్యత అహ్మదీయులమైన మనపై గలదు. దైవభీతి (ధార్మికత) ఏమిటి? దానిని ఎలా పొందవలెనో గ్రహించుటకు ప్రయత్నించవలెను. ఎవరు ధార్మికులు అనే విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేక సందర్భములలో మనకు బోధించిరి. నిజమైన ఆనందము, అభిరుచి స్వచ్ఛమైన దైవభీతితోనే కలుగును. ప్రాపంచిక అభిరుచులలో ఆనందము లేదు. ప్రతి పనిని అల్లాహ్ తఆలా ఇష్టము, అతని ప్రీతిని పొందుటకు చేసినప్పుడు ప్రతి ఒకరు నిజమైన విశ్వాసి కాగలరు. ఈ ఒక్క విషయమే విశ్వాసి, అవిశ్వాసిలో తేడాను చూపును. దైవ జ్ఞానములో మానవుడు ప్రగతి చెందాలని వారు మనకు సూచించిరి. రాబోవు ప్రతి దినము మనము దైవజ్ఞానములో అభివృద్ధి చెందుటకు కారణము కావలెను. అంతేగాని మనము ఒకే స్థాయిలో నిలబడకూడదు. లేదా సామాజిక ఒత్తిడికి తలవంచి దైవభీతికై కాకుండా ఇతరులకు చూపించుట కొరకు ఉపవాసములు పాటించు వారివలే మనము మారకూడదు. ఇలాంటి వారి ఉదాహరణను ఇప్పుడే మీకు ఇచ్చాను. ఇప్పుడు నేను ధార్మికత గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వివిధ పంక్తులను వినిపించెదను. దైవభీతిని అనుసరించుచు దైవప్రీతిని పొందుమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఉపదేశించుచు, గత ఆధ్యాత్మిక గ్రంధాల సారంశమే దైవభీతియని తెల్పుచు ఒకచోట వారిట్లనిరి.

"నిన్న అనగా వారు జల్సాను గూర్చి తెల్పుచుండిరి. జూన్ 22, 1899న చాలా సార్లు అల్లాహ్ తఆలా నుండి ఇట్లు దైవవాణి అందినది. మీరు ధార్మికులగుము. దైవభీతితో కూడిన సూక్ష్మ మార్గములను అనుసరించుము. అల్లాహ్ తఆలా మీతో వుండును. మరల ఇట్లనిరి: మన జమాఅత్ సభ్యులు ఏ విధముగా స్వచ్ఛమైన ధార్మికతను, పవిత్రతను అనుసరించెదరను విషయంలో నా హృదయం ఎంతగానో తల్లడిల్లి పోయింది. ఇందుకై నేను ఎంతగా దుఆ చేయుచుంటిననగా, నేను చేయుచున్న దుఆల వలన బలహీనత ఏర్పడుతుంది. కొన్ని సార్లు స్పృహ కోల్పోయి క్రింద పడిపోయే పరిస్థితి ఎదురవుతుంది. ఒక జమాఅత్ అల్లాహ్ తఆలా దృష్టిలో ధార్మికమై ఉండనిచో అది అల్లాహ్ తఆలా సహాయ సహకారము పొందలేదు. సమస్త పవిత్ర గ్రంధములు, తౌరాత్, ఇంజీల్ బోధనల సారాంశము కూడ ధార్మికతయే. పవిత్ర ఖుర్‌ఆన్ ధార్మికత (తక్వా) అను ఒక్క పదములోనే అల్లాహ్ తఆలా మిక్కిలి ఇష్టమును, సంపూర్ణ ప్రీతిని వ్యక్తపరచింది. నా జమాఅత్‌లోని నిజమైన ధార్మికులను, ప్రాపంచికముపై ధార్మికతకు ప్రాధాన్యతనిచ్చే వారిని, అల్లాహ్ వైపు దృష్టి మళ్లించే వారిని వేరుగా గుర్తింపు కల్పించాలని నేను ఆలోచించుచున్నాను. తద్వారా వారికి నేను కొన్ని ధార్మిక పనులు అప్పగించెదను. అనంతరం ప్రాపంచిక పనులలోనే నిమగ్నమై, రాత్రింబవళు్ళ నిషేధిత ప్రాపంచికమును పొందుటకు ప్రయత్నించే వారిని నేను ఏ మాత్రం పట్టించుకోను.

నా జమాఅత్‌లోని ప్రతి వ్యక్తి ధార్మికతను పాటించాలని, ప్రాపంచికము కొరకే తపన పడకూడదని వారికి కలత వుండెను. ధార్మికతను పాటించుటయే శాసనపు సారాంశము, దుఆలు ఆమోదము పొందాలని మీరు ఆశించుచున్నచో ధార్మికతను పాటించమని సూచించుచు వారిట్లనిరి.

వారు ధార్మికతను అనుసరించవలెను. ఎందుకనగా ధార్మికతనే శాసనపు సారాంశమని అనగలము. అహ్మదీయులను ఉద్దేశించి వారిట్లు తెల్పిరి: శాసనమును సంక్షిప్తముగా చెప్పదలచినచో శాసనమునకు మూలమే ధార్మికత అని అనవచ్చును. ధార్మికతలో అనేక స్థాయి అంతస్థులు గలవు. కాని సదుద్దేశముతో ఆశించువారు ప్రాథమిక స్థాయిలను నిలకడ, వినమ్రతతో దాటినచో ఈ సత్యము, నిష్టాపరత వలన గొప్ప స్థాయికి చేరుకొనును.

కావున అది చిన్న సత్కార్యమే అయినను, పెద్ద సత్కార్యమే అయినను దానిని క్రమం తప్పకుండా ఆచరించవలెను. వారిట్లనిరి. అల్లాహ్ తఆలా ఇట్లనెను. إِنَّمَا يَتَقَبَّلُ اللّٰهُ مِنَ الْمُتَّقِيْنَ అనగా అల్లాహ్ తఆలా ధార్మికుల దుఆలను ఆమోదించును. ఇది అతని వాగ్దానము. اِنَّ اللّٰهَ لَا يُخْلِفُ الْمِيْعَادَ అతని వాగ్దానము తప్పక నెరవేరును.

అందుకే అతడిట్లనెను. దుఆ ఆమోదము కొరకు ధార్మికత ఒక అత్యవసర నిబంధన, ప్రాథమిక నియమము. ఇది విడదీయరానిది. కనుక నిర్లక్ష్యము, దుర్మార్గమునవలంభించు వాడు దుఆ ఆమోదము పొందాలని కోరుట అతని అవివేకము, పిచ్చితనానికి నిదర్శనమగును. కనుక దుఆల ఆమోద ఆనందము, అభిరుచి పొందుటకు, విశ్వాసమును పెంపొందించుకొనుటకు మన జమాఅత్‌లోని ప్రతి ఒక్కరు సాధ్యమైనంత వరకు ధార్మికత మార్గములను అనుసరించవలెను.

రమజాన్ నుండి లబ్ది పొందుటకు మన ఉపవాసములు, మన కర్మలు ధార్మికత పొందుటకే అగుట ఒక ప్రాథమిక సూత్రము. మేము చాలా దుఆలు చేశాము, కాని దుఆలు ఆమోదించబడవని చాలా మంది అంటారు. వారి అంతరంగికములో ధర్మము విజయము పొందినాదా? అని గమనించవలెను. వారు ధార్మికతను అనుసరించుచున్నారా? లేదా ప్రాపంచికము ఎక్కువగా కలుషితమైనదా? దుఆ ఆమోదము కొరకు దైవభీతి అనివార్య నిబంధన.

మరల వారిట్లనిరి. వాస్తవానికి ధార్మికుల పట్ల పెద్ద పెద్ద వాగ్దానములు గలవు. అల్లాహ్ తఆలా ధార్మికుల మిత్రుడైనప్పుడు ఇంతకంటే గొప్పది మరేముండగలదు. కాని తమను తాము దైవమిత్రులమని ప్రచారం చేసుకునే వారు ధార్మికతను అనుసరించనిచో,నీచమైన జీవితంను జీవిస్తున్నచో, దౌర్జన్యము, దాడులు చేస్తున్నచో పైగా దైవ మిత్రుత్వమును, సామీప్యమును తమకు అనుకూలముగా అపాదించు కొనుచున్నచో వారు తమ ప్రచారంలో అసత్య వంతులగుదురు. అల్లాహ్ తాలా తెల్పినట్లుగా ధార్మికతయే నిబంధనగా గల వారు మహాత్ములు. దైవ మిత్రులు అనబడుటకు ధార్మికత చాలా ముఖ్యం. మరొక నిబంధన కూడ గలదు. లేదా ధర్మబద్దత గలవారికి దీనిని ఒక సంకేతముగా కూడ చెప్పుకోవచ్చును. " ఇన్నల్లాహ్ మఅల్లజీన అత్తఖౌ " అల్లాహ్ తాలా వారి వెంట ఉండును. అనగా ధార్మికత గల వారికి సహకరించును. దేవుని సజీవ సంకేతము అతని సహాయ సహకారములతో బహిర్గతమవుతుంది. ఒకవేళ అల్లాహ్ తాలా సహాయ సహకారములు అందించుచున్నచో అల్లాహ్ తాలా మన వెంట ఉన్నాడని అర్థం. దైవమిత్రుత్వపు ద్వారము ముందుగానే మూయబడింది. ఇప్పుడు అతని సహాయ సహకారముల ద్వారము కూడ మూయబడింది. అంతేగాకా అల్లాహ్ తాలా సంభాషించునను

విషయమును కొట్టివేయడమే గాకుండా ఆ ద్వారమును కూడ పూర్తిగా మూసివేయబడిందని వాదిస్తుంటారు. నేటి ప్రజలు అతని సహాయ సహకారముల ద్వారమును కూడ మూసివేయుచున్నారు. కాని గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా అల్లాహ్ తాలా సహాయ సహకారములు అపవిత్రులకు, దుర్మార్గులకు ఎన్నటికి లభించవు. అవి కేవలం ధార్మికతపై ఆధారపడి యున్నవి. దేవుని అనుగ్రహము ఎల్లప్పుడు ధర్మబద్ధులకే లభించును. కొన్ని సందర్భాలలో మానవుడు కొన్ని కష్టాలలో, నష్టాలలో చిక్కుకొని పోతాడు. ఎన్నో రకాల సహాయ సహకారములు ఆకాంక్షించ వచ్చును. వాటి పరిష్కారపు మార్గము కూడ ధార్మికతయేనని సూచించడమైనది. ఒకవేళ వాటిని శాశ్వతముగా పరిష్కరించు కోదలచినచో ధార్మికతను అనుసరించవలెను. అప్పుడే సమస్యలు పూర్తిగా దూరమగును. సత్ఫలితాలు లభించును. జీవనోపాధి మరియు ఇతర ఉపాధి అవసరాల మోక్షమార్గము కూడ ధార్మికతయే. అందుకే అల్లాహ్ తాలా وَمَنْ يَّتَّقِ اللّٰهَ يَجْعَلْ لَّهٗ مَخْرَجًا - وَّيَرْزُقْهُ مِنْ حَيْثُ لَا يَحْتَسِبُ అని తెలిపెను. అనగా అల్లాహ్‌కు భయపడువాని కొరకు అతడు ఏదేని ముక్తి మార్గమును చూపును. అతడు ఊహించని మార్గముల నుండి అతడు అతనికి ఆహారము నొసంగును. అందుకే ఈ దుఆను కూడ అధికముగా చేయవలెను. ఈ దుఆను గుర్తుంచుకోవలెను. ఎల్లప్పుడు గుర్తుంచుకొన్నచో దైవభీతిని అనుసరించుట వైపు కూడ దృష్టి కలుగును. కావున నేడు మానవుడు ఏమి ఆశించుచున్నాడో గ్రహించవలెను. ప్రపంచములో అతనికి అన్ని రకాల సు:ఖ శాంతులు లభించాలనే అతడు కోరుకుంటున్నాడు. అదే అతని అతి ప్రాధాన్యత గల ఆకాంక్ష. అందుకోసము అల్లాహ్ తాలా కేవలం ఒకే ఒక మార్గమును నిర్దేశించడం జరిగింది. అదే ధార్మిక మార్గమనబడును. ఇతర పదాలలో పవిత్ర ఖుర్ఆన్ మార్గమని కూడ పిలువచ్చును. లేదా ఆ మార్గమునకు సిరాతే ముస్తకీమ్ అని కూడ నామకరణం చేయవచ్చును. ప్రపంచములో సుఖము, విశ్రాంతి పొందాలని కోరుటయే మానవుని అతి పెద్ద కోరిక. ఇందుకు అల్లాహ్ తఆలా ఒక్క మార్గమే సూచించెను. అనగా ధార్మికతను పాటించుట. మరో విధంగా చెప్పాలంటే దీనిని పవిత్ర ఖుర్ఆన్ మార్గము అనవచ్చును. లేదా దానిని సత్పథము అనవచ్చును. అవిశ్వాసుల వద్ద కూడ ధనము, ఆస్తి వుండును, వారు ఆనందము, ఐశ్వర్యముతో జీవితము గడుపుతారని ఎవరు అనకూడదు. నేను నిజముగా చెప్పుచున్నాను. వారు నీచమైన ప్రాపంచికులు, బాహ్యమును ఇష్టపడే వారి దృష్టిలో ఆనందముతో వున్నట్లు కనిపిస్తారు. కాని వాస్తవానికి వారొక బాధ, దుఃఖములో వుందురు. మీరు వారి ముఖమును చూస్తారు కాని నేను వారి హృదయమును చూచుచున్నాను. వారొక జ్వాలలు గ్రమ్ము అగ్ని, వివిధములైన గొలుసులు, వలయములలో చిక్కుకొని వున్నారు. అందుకే అతడిట్లనెను. اِنَّاۤ اَعْتَدْنَا لِلْكٰفِرِيْنَ سَلٰسِلَا۠ وَاَغْلٰلًا وَّسَعِيْرًا అనగా నిశ్చయముగా మేము అవిశ్వాసుల కొరకు వివిధములైన గొలుసులు, వలయములు, ఒక జ్వాలలు గ్రమ్ము అగ్నిని స్థిరపరచి వున్నాము. మరల వారిట్లనిరి: వారు సత్కార్యముల వైపు రాలేరు. వారు ఎంతటి దుష్టులనగా వారి దుష్టత్వము వలన వారికి అల్లాహ్ తాలా ఒక మచ్చను ఏర్పాటు చేసినాడు. ఫలితముగా వారు జంతువులు , పశు పక్షాదుల కన్న నీచముగా వ్యవహరించెదరు. వారి దృష్టియంతయు కేవలం ప్రపంచము వైపు కేంద్రీకృతమై ఉండును. ఆ తరువాత వారిలో ఒక అసూయ ఏర్పడును. ఒకవేళ వారి ఆస్థి తగ్గినచో లేదా వారు అనుకున్నది అనుకున్నట్లుగా జరుగకున్నచో వారు ఆ అసూయలో మిక్కిలి పెరిగిపోవుదురు. మరి కొన్ని సందర్భాలలో పిచ్చివాళ్ళ వలే వ్యవహరించెదరు. లేదా న్యాయస్థానాల వెంట కాళ్ళు అరిగిపోయేలా తిరుగుతుంటారు. వాస్తవమేమనగా అధార్మిక వ్యక్తి అసూయ చెందకుండా ఉండలేడు. తన ఉద్రేకంలో తానే రగిలిపోతుంటాడు. ఇలాంటి ఎన్నో విషయాలను మాత్రం మా జీవితంలో చూస్తుంటాము. పత్రికలలో కూడ చదువుతుంటాము. అందుకోసమే వారిలో సంతృప్తి మరియు ఆనందమును నిచ్చు నిర్మలత్వం, ప్రశాంతత నెలకొనదు. ఒక త్రాగుబోతు వ్యక్తి ఒక్కసారి మద్యం సేవించిన తరువాత ఏ విధముగా దానినే కోరుకుంటాడో అదే విధముగా ఇలాంటి వ్యక్తులలో రగిలే ఈర్ష్యా క్రమక్రమం పెరుగుతూ వారిని లోలోన దహించి వేయును. ఒక్క క్షణం కూడ అది తన దహన క్రియను నిలిపివేయలేకుండును. స్వచ్ఛమైన ఆనందము కేవలం ఒక ధార్మికుడికే లభించును. అతని కోసం రెండు స్వర్గాలని అల్లాహ్ తాలా వాగ్దానము కూడ చేసినాడు. కావున ఈ స్వచ్ఛమైన సంతృప్తి, ఆనందము కేవలం ధార్మికతనే లభిస్తుందని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇలా తెల్పిరి:

ఒక గుడిసెలో ఉన్న ధార్మికుడు నిజమైన ఆనందము పొందవచ్చును. అత్యాశ గల ఒక ప్రాపంచికునికి అట్టి ఆనందము వైభవోపేతమైన కోటలో కూడ లభించదు. పొదుపును పాటించాలి, ధార్మికత ఉండాలి. అల్లాహ్ ప్రీతియే ప్రథమ స్థానంలో ఉండాలి. తక్కువ వసతులు ఉన్నా కూడ మానవుడు జీవితం కొనసాగించగలడు. ఫలితముగా సంతృప్తి, సంతోషం కూడ లభించును. కాని ధనవంతులకు ఆయా సంతృప్తి మరియు సంతోషములు లభించవు. ఎంత అధికముగా ప్రపంచ సాధనలో మానవుడు నిమగ్నమవునో అంతే అధిక స్థాయిలో కష్టాలు ఎదురవుతాయి. కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా స్వచ్ఛమైన సంతృప్తి, సంతోషము ఒక ప్రాపంచికునికి లభించవు. అధిక ధనము ఉన్నంత మాత్రమున, విలువైన దుస్తువులు ధరించినంత మాత్రమున, రుచి కరమైన భోజనాలు ఆరగిస్తున్నందున సంతోషము లభించదు. ధార్మికతకు చెందిన అనేక భాగాలు గలవు. అవి సాలేపురుగు అల్లుకున్న జాలి కన్న సూక్ష్మముగా, విశాలముగా వ్యాపించి ఉన్నవి. మానవుని అవయవాలన్నియు ధార్మికతతో ముడిపడి యున్నవి. అనగా మానవుని అవయవాలు, సిద్ధాంతాలు, సంభాషణలు, అభిరుచులు అలవాట్లు అన్నియు ధార్మికతో ముడిపడి యున్నవి. సిద్ధాంతాలలో కూడ ధార్మికత ఉండవలెను. సంభాషణలలో కూడ ధార్మికత ఉండవలెను. అభిరుచులలో ధార్మికత కనిపించవలెను. ఉపవాసములను గూర్చి ఒక హదీస్ కూడ గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించిరి.: మీ సంభాషణలను ఎల్లప్పుడు పవిత్రముగా ఉండునట్లు చూసుకోనుము. ఉపవాసకుడితో ఎవరైన తగాదపడినచో అప్పుడు కూడ అతడు నేను ఉపవాస మున్నానని తెలియపర్చాలి. నీ దూషణలకు నేను ఇప్పుడు సమాధానం ఇవ్వలేను అని నచ్చజెప్పాలి. మరల ఇట్లనిరి: అత్యంత సున్నితమైన అవయవము నాలుక. కొన్ని సందర్భాలలో ధార్మికతను వీడి ఒకే ఒక్క మాట మాట్లాడడం జరుగుతుంది. ఆపై నేను ఇలా మాట్లాడాను, అలా మాట్లాడాను అని మనస్సులో సంతోష పడును. వాస్తవానికి వారు మాట్లాడే మాటలు తప్పుడు మాటలు. ఈ విషయంను గూర్చి నాకు ఒక సంఘటణ గుర్తుకు వచ్చినది. ఒక మహాత్ముని ఒక ప్రాపంచికుడు విందుకు పిలిచెను. ఇక్కడ ఆ అంశమును అతి సూక్ష్మముగా పరిశీలించవలెను. గట్టిగా తిట్లుకున్నది కాదు, తగాదపడినది కాదు, కేవలం స్వార్థంను, గొప్పతనంను చూపించడం జరిగింది. నోటితో జరుగు తప్పులలో, పొరపాట్లలో, పాపములలో , ధార్మికత లోపములో ఇదికూడ ఒక భాగమే. ఇలా తెలుపబడెను. ఒక మహాత్ముని ఒక ప్రాపంచికుడు విందుకు పిలిచెను. భోజనం చేయుచున్న సమయంలో ఆ గర్వితుడు తన సేవకునికి నేను మొదటి సారి హజ్ చేసిన సమయంలో తీసుకవచ్చిన పల్లెమును తీసుకరమ్మని అదేశించెను. ఆ తరువాత రెండవ సారి హజ్ చేసిన సమయంలో తీసుకవచ్చిన పల్లెమును కూడ తీసుకరమ్మని మరల ఆదేశించెను. ఇలా మూడవ సారి హజ్ సమయంలో తీసుక వచ్చిన మరో వస్తువును కూడ తీసుకరమ్మని తెలుపడం జరిగింది. అప్పుడు ఆ మహాత్ముడు ఆ ప్రాపంచికుడిని నీవు పలికిన ఈ మూడు పదాలలో నీ మూడు హజ్ యాత్రలను నాశనం చేసుకున్నావు కదా? మందలించెను. ప్రాపంచీకులకు చూపించుటకు హజ్ యాత్ర చేయడం జరిగింది. అంతేగాని దేవుని ప్రీతి కొరకు హజ్ చేయలేదు. ధార్మికత నుండి చాలా దూరముగా ఉండెను. మరల ఇట్లనిరి: ఆ మహాత్ముడు మరల ఇట్లనెను. నీ ఆ మూడు పదాల ఉద్దేశం కేవలం నీవు మూడుసార్లు హజ్ చేశావని తెలియజేయుటయే కదా?. అందుకోసమే మీ నాలుకలను అదుపులో పెట్టుకొనుము అని అల్లాహ్ తాలా ఆదేశించడమైనది. అంతేగాకా అనవసరముగా, అర్థ రహితముగా మాట్లాడడం నుండి తప్పుకోవాలి.

ఇతరులను బాధించకుండా నాలుకను అదుపులో పెట్టుకోవాలని మాత్రమే ఆదేశము లేదు, స్వప్రదర్శన, తనను తానే ఇష్టపడు, దర్పనము కూడ పుణ్యములు, ధార్మికత నుండి దూరము చేయును. కావున ఇంతటి సూక్ష్మముగా మనము పరిశీలన చేసుకోవాలి. వారిట్లనిరి. గమనించండి! అల్లాహ్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

తఆలా إِيَّاكَ نَعْبُدُ అని బోధించెను. మానవుడు తన శక్తిని నమ్ముకొని అల్లాహ్ తఆలా నుండి దూరమయ్యే ప్రమాదముండెను, అందుకే వెంటనే إِيَّاكَ نَسْتَعِينُ ను నేర్పించెను. నేను ఈ ప్రార్థన నా శక్తి, బలముతో చేయుచున్నాని భావించకుము. అల్లాహ్ తఆలా సహాయము లేనిదే, ఆ పవిత్ర ఉనికి అనుగ్రహించనిదే ఏదియును సాధ్యము కాదు. అంతేగాకా ఇయ్యాక అబ్‌ద్ వ ఇయ్యాక అస్తయీన్ అని నేర్పించలేదు. ఎందుకనగా అందులో గర్వం బహిర్గతమవుచున్నది. నేను నా స్వశక్తితో ఒక కార్యమును చేపట్టాను అనే భావన వచ్చును. ఇది ధార్మికతకు పూర్తి విరుద్ధం. మరల ఇట్లనిరి: ధార్మికత మానవులందరికి సమానమే. నాలుక ద్వారనే మానవుడు ధార్మికత నుండి దూరమగును. అనగా అన్ని విషయాలలో ధార్మికతను పాటించాలి. నాలుక వలన మానవుడు ధార్మికత నుండి దూరమగును. నాలుక ద్వారనే గర్వమును ప్రదర్శించును. నాలుక ద్వారనే ఫిర్అవ్‌ను లక్షణములను చూపును. ప్రజలు పెద్ద పెద్ద వాగ్దానాలు చేస్తుంటారు. అంతేగాకా నాలుక ద్వారనే రహస్య విషయాలు బహిర్గతమగును. నాలుక ద్వారా త్వరగా చెడు వ్యాపించును. మరల వారిట్లు తెల్పిరి: హదీసులో ఇట్లు గలదు. బొడ్డు క్రింద వున్న అంగమును, నాలుకను దుష్టత్వముల నుండి రక్షించుకొన్న వ్యక్తికి స్వర్గము లభించునని నేను నమ్మకముగా చెప్పుచున్నాను. అబద్ధము కల్గించినంత నష్టమును అక్రమ సంపాదన కల్గించదు. ఈ ఉదాహరణ వలన అక్రమ సంపాదన మంచిదని ఎవరు కూడ భావించకూడదు. అబద్ధము, తప్పు మాట్లాడడంనే కేవలం పాపమని ఎవరు భావించకుము. అక్రమ సంపాదన మంచిదని ఊహించుకోవడం కూడ పొరపాటే. నేను తెల్పిన ఉదాహరణ వాస్తవమేమనగా, ఒకవేళ ఎవరైన తప్పని పరిస్థితిలో మృత మాంసంను తిన్నచో అది వేరొక విషయం. తప్పని పరిస్థితులలో మృత మాంసంను తినుటకు అల్లాహ్ కూడ అనుమతి నిచ్చెను. కాని ఒకవేళ అతడు నీచమైన ఆదేశాలు ఇచ్చినచో అది వారిని ఇస్లాం నుండి దూరం చేయును. ఏ స్థితిలోనైన మృత మాంసంను ఆరగించవచ్చునని ఆదేశాలు ఇచ్చినచో వారు ఇస్లాం నుండి దూరమైన వారుగా భావించబడుదురు. అనగా వారు అల్లాహ్ తాలా నిషేదించిన దానిని అనుమతించడమైనది. అందుకే నాలుక వలన అధిక అనార్థములు జరుగునని తెలియుచున్నది. అందుకే ధార్మికులు తమ నాలుకలను చాలా అదుపులో ఉంచుకొందురు. ధార్మికతకు విరుద్ధమైన ఏ మాట కూడ వారి నోటి వెంట వెలవడదు. కావున మీరు కూడ మీ నాలుకలను ఏలుము. నాలుకలు మిమ్ములను శాసించరాదు. అనవసర మాటలు పులకకుము.

ఉపవాస దినములలో అధికముగా దైవస్మరణలు చేస్తుంటారు. అధికులు స్మృతించుకొంటారు. కావున ఆ స్మరణలను అధికము చేయడంతోపాటు అనవసర విషయాలను సంభాషించడం మానివేయాలి. అందుకోసం ప్రయత్నించాలి. ఫలితముగా ఉపసవాముల మరియు ధార్మికత యొక్క ఉద్దేశము పూర్తి అవుతుంది. మరల వారిట్లు తెల్పిరి. మనం పవిత్రత, పవిశుద్ధతలో ఏ స్థాయికి చేరుకున్నామని ఎల్లప్పుడు పరీక్షించుకోవాలి. అందుకు ప్రమాణికం పవిత్ర ఖుర్ఆన్‌యే. అల్లాహ్ తాలా ధార్మికుల సంకేతములో ఒక సంకేతమును ఇలా సూచించడం జరిగింది. అనగా అల్లాహ్ తాలా స్వయముగా ధార్మికులను చెడు వ్యయసనాల నుండి కాపడుతూ వారికి సంరక్షకుడిగా నిలుచును. **వమన్ యత్తకిల్లాహ్ యజ్ అల్లహు మఖ్‌రజన్ వ యర్‌జుకుహు మిన్ హైసు లా యతసిబు.**

అనగా అల్లాహ్ తాలాకు భయపడు వ్యక్తిని అల్లాహ్ తాలా అన్ని రకాల కష్టాల నుండి కాపాడును. అతని కోసం అతని ఊహకందని ప్రాంతాల నుండి సిరిసంపదలను సమకూర్చును. ఇదికూడ ధార్మికుని యొక్క చిహ్నాము. అల్లాహ్ తాలా ధార్మికున్ని ఇతరుల ముందు యాచించునట్లు ఎన్నడు చేయడు. అనగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తాడు. అనవసరపు కోరికలను, అర్థ రహిత లక్షయాలను అతని హృదయములో కలుగకుండా చేయును. ఇది కూడ ధార్మికత యొక్క చిహ్నాము. అల్లాహ్ తాలా ధార్మికుని పట్ల వ్యవహరించు విధానము ఇది. ఉదా॥ ఒక వ్యాపారి మోసం చేయకుండా జీవించలేమని భావించవచ్చును. అందుకోసమే అతడు మోసం చేయడంను విడిచిపెట్టలేక పోవచ్చును. అబద్ధము ఆడుటకు అతడు సాకులను అన్వేషించును. కాని ఇది మాత్రం ఏ మాత్రం సత్యం కాదు. అల్లాహ్ తాలాయే ధార్మికుని సంరక్షకుడగును. సత్యానికి భిన్నమైన అన్ని మార్గాల నుండి అతనిని రక్షించును. అనగా అతడు అబద్ధము ఆడు అవసరమే రాకుండా చేయును. కాని అల్లాహ్ తాలాను ఎవరైన వీడినచో అల్లాహ్ తాలా అతనిని వీడుననే విషయమును గుర్తుంచుకొనుము. కరుణామయుడు స్నేహంను వీడినచో దెయ్యం తప్పకుండా తనతో సంబంధమును ఏర్పర్చుకొనును. మరల ఇట్లనిరి: అల్లాహ్ తాలా బలహీనుడని భావించకుము. అతడు సర్వశక్తిమంతుడు. ఏదేని విషయంలో అతనిపై నమ్మకం ఏర్పర్చుకున్నచో అతడు తప్పకుండా తన సహాయ సహకారములను అందించును. **వమన్ యతవక్కల్ అల ల్లాహి ఫహువ హస్‌బుహు.**

అనగా అతనిపై నమ్మకమును కుదుర్చుకున్న వారికి అతడే చాలును. కాని ఈ సూక్తికి అర్హులు ముందుగా ధార్మికులే. వారి చింతనలన్నియు కేవలం ఆధ్యాత్మికతను గూర్చియే, ప్రాపంచికమును వారు దేవునికి అప్పగించిరి. అందుకోసమే నేను మీ వెంట ఉన్నానని అల్లాహ్ తాలా వారికి శుభ సంకేతము నిచ్చెను. మొత్తానికి కష్టాలలో నుండి కాపాడబడడం అనేది ధార్మిక ఫలములలోని ఒక ఫలము. ఆధ్యాత్మిక కార్యములకు ఆటంకము ఏర్పడకుండా చేయును. అనగా ఒకవేళ ధార్మికత ఉన్నచో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అడ్డు తగులు అన్ని ప్రాపంచిక కార్యములను అల్లాహ్ తాలాయే స్వయముగా దూరం చేయును. కావున మా ప్రాపంచిక కార్యక్రమాలు సరిగా లేనందునే మేము ధార్మిక కార్యక్రమాలకు సమయం కేటాయించలేక పోవుచున్నామని ఆవేదన చెందువారు తెలుసుకోవలసిన విషయమేమనగా సరైన ధార్మికత ఉన్నచో అల్లాహ్ తాలా ప్రాపంచిక సమస్యలను స్వయముగా దూరం చేయును. పైగా ధార్మిక కార్యకలాపాలలో పాల్గొను భాగ్యంను చేకూర్చును. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును విశదీకరిస్తూ ఈ విధముగా తెల్పిరి: పుణ్యకార్యములు రెండు రకాలుగా ఉండును. సత్కార్యములు కొనసాగించువారి పట్ల అల్లాహ్ తాలా ఏ విధముగా వ్యవహరించునో తెల్పుచూ వారిట్లు తెల్పిరి:

మానవుడు చేయు సత్కార్యములు రెండు రకాలుగా గలవు. ఒకటి విధిబద్ధమైనవి, మరొకటి పుణ్యఫలాపేక్షమైనవి. ఫర్జ్ అనగా మానవుడు తప్పకుండా చేయవలసినవి. ఉదా॥ అప్పు తీసుకున్నచో అప్పును తీర్చడం. అప్పును తీర్చడం తప్పనిసరి. ఎవరైన ప్రయోజనం చేకూర్చినచో తిరిగి వారికి ప్రయోజనంను చేకూర్చుట. అనగా ఎవరైనా ఉపకారం చేసినచో తిరిగి వారికి ఉపకారము చేసి వారి హక్కును నెరవేర్చవలెను. ఒకరు నీకు ప్రయోజనం చేకూర్చినప్పుడు నీవు తిరిగి అతనికి ఉపకారం చేసినచో అది సత్కార్యము అనబడదు. అది కేవలం బాధ్యత అనబడుతుంది. ఈ ఫర్జ్‌లే గాకుండా సత్కార్యము కొరకు నవాఫిల్ కూడ ఉంటాయి. అనగా అవి సత్కార్యములకు ప్రతికూల సత్కార్యములే గాకుండా అంతకు మించిన సత్కార్యములు. ఉదా॥ ఉపకారంనకు ఉపకారము చేయడం. ఒకరు ఉపకారం చేసినప్పుడు తిరిగి వారికి ఉపకారం చేయడం సత్కార్యమనబడును. కాని చేసిన ఉపకారమునకు మించిన ఉపకారం చేయడం ఇది నవాఫిల్ సత్కార్యమనబడును. మరల ఇట్లనిరి: ఈ నవాఫిల్‌యే నఫిల్ అనబడుతుంది. ఇది ఫరాయిజ్‌ను పరిపూర్ణం చేయడం కోసం. అనగా వారు చేయవలసిన బాధ్యతను నెరవేర్చడం. అవి వాటి చివరి స్థాయి వరకు చేరడం. సత్కార్యములను మానవుడు ఒకరిని మించి మరోకరు అధికముగా చేయుదురు. ఉదా॥ జకాత్‌యే కాకుండా ఇతర దాన ధర్మాలు కూడ గలవు. అల్లాహ్ తాలా ఇలాంటి వారి పోషకుడిగా మారును. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నారు. అనితో స్నేహము ఎంతగా ఉండుననగా చివరికి

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

నేను అతని చేతిని అవుతాను, చివరికి నేను అతని నాలుకను కూడ అవుతాను. తద్వారా అతడు సంభాషించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మానవుడు మనసును వీడి అల్లాహ్ తఆలా ఉద్ధేశముల ప్రకారము నడుచుకొన్నప్పుడు అతని ఏ కార్యము అక్రమము కాజాలదు. ప్రతి పని దైవ భీతి ప్రకారముండును. ప్రజలు అల్లాహ్ తఆలా ఇష్టము ప్రకారము నడుచుకోన్నప్పుడే ఆపదలలో పడిపోతారు. అతని నడవడికకు భిన్నముగా అల్లాహ్ తాలా ఆచరణను కోరును. ఇటువంటి వారు తమ కోరికలను అనుసరించెదరు . ఉదా॥ ఆగ్రహానికి లోనై ఏదో ఒక పని చేసినందున నేరపూరిత వాజ్యములు ఏర్పడును. న్యాయాన్యాయ వాజ్యములు నడుచును. దైవ గ్రంధమును వీడి ఏ పని చేయనని ఏవరైనా సంకల్పించినచో నిశ్చయముగా దైవ గ్రంధము అతనికి సలహా ఇచ్చును. ఈ విషయమునే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **వలా రతుబున్ వలా యాబిసున్ ఇల్లా ఫి కితాబిన్ ముబీయిన్.**


అనగా నీటి సాంద్రత గల ప్రాంతమైనను, ఎడారి గల ప్రాంతమైనను దానిని గూర్చి దైవ గ్రంథములో గలదు. అనగా పవిత్ర ఖుర్ఆన్ ప్రతి సత్కార్యమును గూర్చి, ప్రతి దుష్కార్యమును గూర్చి విశదీకరించి తెలుపడమైనది. దానిని అనుసరించిన వారు తప్పకుండా సురక్షితముగా ఉండగలరు. మనము పవిత్ర ఖుర్ఆన్ నుండి సలహా తీసుకోవాలని ప్రయత్నించినచో మనకు తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్ నుండి సలహా లభించును. ప్రజలకు ప్రాపంచిక కార్యములలో సమస్యలు ఎందుకు వచ్చుననగా వారు ఏదేని తప్పుడు మార్గమును అనుసరిస్తూ ఉండవచ్చును. లేదా అల్లాహ్ తాలా ఆదేశించిన ప్రకారంగా నడుచుకోవడం లేదని అర్థం. పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను పటించుకోకపోవడం వలన, దాని ఆదేశానుసారం నడుచుకోనందునే సమస్యతు ఎదురవుతుంటాయి. ఇక్కడ గల వ్యత్యాసం ఏమిటనగా, ధార్మిక విషయాలలో అల్లాహ్ తాలా కొన్ని సందర్భాలలో మానవున్ని పరీక్షించును. ఆ పరీక్ష కూడ అతనిలోని సత్కార్యపు భావాలను చూడడం కోసమే. అందుకోసమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి. అవతారపురుషులు అధికముగా ఇలాంటి పరీక్షలను ఎదుర్కొంటారు. ఒకటి ప్రాపంచిక విషయములు వీటి వలన మానవుడు సమస్యలను ఎదుర్కొవలసి ఉండును. సమస్యలు ఎందుకు ఎదురవ్వుననగా అతడు ప్రాపంచిక కార్యములను ప్రాపంచిక పరముగా ఆలోచించును. ఒక విశ్వాసిగా తానంతట తాను ప్రకటించుకొని, మనకు మార్గదర్శకమైన పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలకు అనుకూలముగా నడుచుకోవడానికి ప్రయత్నించడు. అప్పుడు అతడు సమస్యలను ఎదుర్కొవలసి వచ్చును. అంతేగాకా పెద్ద పెద్ద కష్టాలు కూడ వచ్చును. మొత్తానికి మరల వారిట్లనిరి: తమ మనస్సును అనుసరించువారు తప్పకుండా నష్టానికి గురి అగుదురు. ఉద్రేకములకు బానిసలైనచో ప్రాపంచిక పరమైన సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో అతడు జరిమాన కూడ చెల్లించవలసి ఉండును. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. దైవజనులు నడుస్తూ సంభాషిస్తూ సత్కార్యములు చేయుదురు. అనగా ఒక విధముగా నేను వారిలో ఉన్నాను. కావున ఎంత తక్కువ అంకిత భావం ఉండునో అతడు అల్లాహ్ తాలాతో అంతే దూరముండును. ఒకవేళ అల్లాహ్ తాలా తెల్పిన స్థాయిలో అతని అంకిత భావం ఉన్నచో అతని విశ్వాసాన్ని అంచన వేయలేము. వారిని బలపరుస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **మన్ ఆద లి వలియన్ ఫఖద్ ఆజన్తహు బిల్ హర్బి.** అనగా ఏ వ్యక్తి అయితే నా దైవజనునితో పోరటపడునో అతడు నన్ను యుద్ధము చేయుటకు రెచ్చగొట్టిన వాడగును. కావున ఆలోచించండి. ఇలాంటి వారు సత్కార్యములు చేయుటకు ముందుకు వచ్చినప్పుడు, వారితో ఎవరైన పోటి పడినప్పుడు అల్లాహ్ తాలా అట్టి దైవజనుడికి సహకరించును. శత్రువును ఒక్క క్షణంలోనే నాశనం చేయును. కావున ధార్మికత గలవారి స్థాయి ఎక్కడ ఉన్నదో గమణించండి. వారికి ఎంతటి గౌరవం లభించునో చూడండి. అల్లాహ్ తాలాతో వారికి ఎంతటి సామిప్యత ఉండుననగా ఒకవేళ అతనిని ఏదేని విషయంలో ఇబ్బందులకు గురి చేసినచో అది ఒకరముగా అల్లాహ్ తాలాను ఇబ్బందికి గురి చేసినట్లు అగును. అలాంటప్పుడు అల్లాహ్ తాలా వారికి ఎలాంటి సహాయ సహకారములు అందించునో ఆలోచించండి.

మనము మన జీవితము సాదా, సీదా గడపాలని సూచించుచు వారిట్లనిరి. ధార్మికులు తమ జీవితము సాదా, సీదా గడపాలనే నిబంధన గలదు. ఇది ధార్మికతలోని ఒక విభాగము. దీని ద్వారా మనము అనవసర కోపమును ఎదురించవచ్చును. పెద్ద పెద్ద జ్ఞానులు, సత్యవంతులు, ధార్మికులకు కోపము నుండి దూరముండుటయే చివరి, కఠినమైన దశ. కోపము వల్లనే అహంకారము ఏర్పడును. అనగా ఆవేశం వలనే అహంకారం, పొగరు ఏర్పడును. కొన్ని సందర్భాలలో కోపము మరియు స్వార్థం గర్వమును సృష్టించును. ఎందుకనగా కోపం ఎప్పుడు వచ్చుననగా వారు ఇతరులపై తమకు ప్రాధాన్యం కల్పించుకున్నప్పుడు గర్వము పొగరు ఏర్పడును. నా జమాఅత్ వారు పరస్పరం చిన్నా పెద్దా భావించుట లేదా ఒకరు మరొకరిని గర్వముతో చూచుటను నేను కోరుకోవడం లేదు. ఎవరు పెద్దో ఎవరు చిన్నో దేవునికి తెలుసు. ఇదొక రకమైన అవమానము. ఈ గర్వము ఒక విత్తనము వలే పెరిగి పెద్దదై చివరికి అతని నాశనానికి కారణమగుననే భయం గలదు. కొందరు వ్యక్తులు కొంత మంది పెద్దవారిని ఎంతో గౌరవ మర్యాదలతో కలుస్తుంటారు. కాని వాస్తవానికి నిస్సహాయుడి అర్జిని నిస్సహాయ స్థితిలో విన్నవాడే గొప్పవాడు. అతనికి మనశ్శాంతిని కల్గించి అతని మాటను గౌరముతో ఆలకించ వలెను. అతనికి బాధ కల్గునట్టి ఎలాంటి చిరాకును అతడు తన ముఖం ద్వార ప్రదర్శించకూడదు. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **వలా తనబాజు బిల్ అల్కాబ్ బి ఇసల్ ఇస్మూల్ ఫుసూకు బఅదల్ ఈ మాని** ఒకరి పేరును మరొకరు అవమానకరంగా పలుకకూడదు. విశ్వసించిన తరువాత ధర్మము నుండి దూరముగా వెళ్ళుట చాలా పెద్ద విషయమనబడును. **వమన్ లమ్ యతుబ్ ఫ ఉలాయిక హుముల్ జాలిమూన్.** పాశ్చాత్తాపం చేందకుండా ఇలా అలవాటుగా చేస్తున్నచో వీరే దౌర్జన్యులు అనబడుదురు. మీరు ఒకరిని మరొకరు అవమానకరముగా పిలుచుకోకుము. ఇది నేరస్తులు, దుష్టుల అలవాటు. ఒకరిని అవమాన పరిచనవాడు అదే అవమానానికి గురి కానంత వరకు అతడు మరణించడు. తమ సోదరులను నీచముగా చూడకుము. ఒకే చెలిమతో నీరు త్రాగుచున్నప్పుడు ఎవరి అదృష్టములో ఎక్కువ నీరు గలదో ఎవరికి తెలుసు. ప్రాపంచిక సూత్రముల వలన ఒకరు గౌరవనీయులు, మరాదస్తులు కాలేరు. ధార్మికుడే అల్లాహ్ తఆలా దృష్టిలో అధిక గౌరవనీయుడు. إِنَّ أَكْرَمَكُمْ عِندَ اللَّهِ أَتْقَاكُمْ అనగా నిస్సందేహముగా అల్లాహ్ దృష్టిలో మీలో నుండి అందరికంటే ఎక్కువ నిస్టాపరుడే, అందరికంటే ఎక్కువ గౌరవనీయుడు, నిశ్చయముగా అల్లాహ్ సర్వజ్ఞుడు, సదా జాగరూకుడు.

ఒకవిశ్వాసికి, ఒక ధార్మికుడికి విజయం చేకూరినచో ఎలా ప్రవర్తించును. అదే ఒక అవిశ్వాసికి విజయం చేకూర్చినచో ఏవిధముగా ప్రవర్తించును అనే విషయమును తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అతనికి లభించిన ఏదేని విజముపై అతడు సిగ్గుపడును. దేవునిని పొగడును. దానిని అల్లాహ్ తాలాకే అంకితము చేయును. ప్రతి వస్తువుపై అతడు అనుగ్రహం కురిపించినందున అతనిని స్మరించును. ఈ విధముగా అతడు ముందడుగు వేయును. అన్ని పరీక్ష సమయాలలో స్థిరముగా ఉంటూ ఒక నిర్ధిష్టమైన విశ్వాసమును పొందును. చూడడడానికి ఒక హైందవుడి మరియు ఒక విశ్వాసి విజయము ఒకే విధముగా ఉంటుంది. కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా అవిశ్వాసుని విజయము అతనిని అంధాకారము వైపు తీసుకెళ్ళును. కాని విశ్వాసుని విజయము అతనికి మిక్కిలి అనుగ్రహములు పొందుటకు తగిన మార్గమును తెరుచును. అవిశ్వాసుని సఫలత అతనిని అంధాకారము కారమువైపు తీసుకెళ్ళును. ఫలితముగా అతడు అల్లాహ్తాలా వైపు మ్రొగ్గు చూపడు. పైగా తన ప్రయత్నమును, తెలివి తేటలను, సామార్థ్యములను దైవంగా భావించును. కాని విశ్వాసుడు అల్లాహ్ వైపు మ్రొగ్గు చూపును. అల్లాహ్

( 12వ పుటలో చదువుము. )






# జుమా ప్రసంగము

మీలో విశ్వాసమునవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానికి తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నత లెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. ప్రార్థన (నమాజ్)ను స్థాపించుము, దానము (జకాత్) చెల్లించుము. మీరు అనుగ్రహించుబడుటకు ప్రవక్తకు విధేయులగుము.

ప్రవక్తపట్ల విధేయత చూపడంలో గల ఉద్దేశం అందరిని ఒకే త్రాటిలో సమకూర్చడం. ఈ లక్ష్యము కూడ ఖిలాఫత్ లేకుండా పూర్తి కాజాలదు. ఇతర ముసల్మానులు నమాజ్‌లు సల్పుతుంటారు. కాని వారిలో ఐక్యమత్యం లేకపోవడం వలన వారి హృదయాలు ఇతరుల పట్ల పగిలిపోయి ఉన్నవి. ఒకే సిద్ధాంతమును కల్గి ఉన్నప్పటికి కూడ చిన్న చిన్న విషయాలలో విభేదాలు ఏర్పర్చుకున్నారు. ఉలమాలు గద్దెలను స్వాధీనపర్చుకోవడం కోసం, వారి స్వప్రయోజనాలను పొందడం కోసం ప్రత్యేకించి పాకిస్తాన్‌లో రాజకీయ అధిపత్యం పొందడం కోసం పరస్పరం తగాదపడుతుంటారు.

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు నేను విన్నానని హజ్రత్ జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిరి. నమాజును వీడిన వ్యక్తి అన్యారాధన, అవిశ్వాసమునకు దగ్గరగును. ఇది చాలా భయానక స్థాయి. అల్లాహ్ తఆలాకు అతి అయిష్టమైనది అన్యారాధన. అన్యారాధనను అల్లాహ్ తఆలా క్షమించదు. ఇటువంటి నేరమునకు పాల్పడి మనము అల్లాహ్ తఆలా బహుమానమైన ఖిలాఫత్‌తో ప్రయోజనము పొందగలమా. పొందనే పొందలేము.

నమాజ్ వాస్తవానికి దుఆయే. దైవ స్మరణ, దైవ వైభవము, దైవ పవిత్రత, క్షమాపణ, దురూద్‌తో పాటు అతి వినయముతో కొనసాగును. మీరు నమాజ్ చదివినప్పుడు అజ్ఞానుల వలే కేవలం మీరు అరబీ భాషలోనే దుఆలు చేయకుము. అనగా అరబీ భాష మీ మాతృ భాష కాదు. అరబీ అర్థం కానివారు కేవలం అరబీ పదాలనే ఉచ్చరిస్తూ కూర్చోకండి. ఎందుకనగా అలా చేసినచో హృదయ పరివర్తనం జరుగదు. దుఆ చేయువారి హృదయం పరివర్తనం చెందు విధముగా వారి హృదయం పరివర్తనం చెందదు. అందుకు గల కారణం వారి దుఆలు, వారి నమాజ్‌లు కేవలం నామ మాత్రమమై ఉండును.

జమాఅత్ అభివృద్ధి సదా కొనసాగించదలచినచో ఖిలాఫత్ వ్యవస్థను సదా కొనసాగించుటకు ప్రయత్నించవలెను. గత ఆదర్శమునలను కూడ స్థిరత్వముతో స్థాపించవలెను. అప్పుడే గతములో లభించిన ప్రగతి కూడ లభించును. మనము మన ప్రార్థనల ప్రమాణములను కూడ పెంచుకోవలెను. తమ మాటలు, చేతలను అన్ని రకాల అన్యారాధన నుండి దూరముంచవలెను. తమ ధనమును కూడ అల్లాహ్ తఆలా మార్గములో వినియోగించవలెను. ఖిలాఫత్ పట్ల విశ్వసనీయత, విధేయత ప్రమాణములను కూడ అనుక్షణం రక్షించుకోవలెను. అప్పుడే మనము ఖిలాఫత్ బహుమానము, దానితో ముడిపడి వున్న శుభములను పొందగలము.తమ నమాజులను, అదనపు ప్రార్థనలను, దైవ స్మరణను గతము కంటే అధికముగా చేయగలరని నేను మరల ప్రత్యేకంగా పాకిస్తానీయులకు చెప్పుచున్నాను. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 25 మే 2018 ( 25 హిజ్రత్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۪ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا ؕ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ○ وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاَطِيْعُوا الرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ○

ఈ సూక్తుల అనువాదం ఈ విధముగా గలదు. అనగా మీలో విశ్వాసమునవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానికి తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. ప్రార్థన (నమాజ్)ను స్థాపించుము, దానము (జకాత్) చెల్లించుము. మీరు అనుగ్రహించుబడుటకు ప్రవక్తకు విధేయులగుము.

అల్లాహ్ తఆలా మిమ్ములను ఒక బహుమానముతో సత్కరించునని ఈ సూక్తులలో ఒక వాగ్దానము ప్రస్తావించబడెను. ఒకవేళ మీరు ఇలా ఉన్నచో అల్లాహ్ తాలా మీకు ఒక బహుమానమును అనుగ్రహించునని తెలుపడమైనది. ఖిలాఫతే ఆ బహుమానము. దాని ఫలితముగా మీకు వైభవము లభించును. భయస్థితి తరువాత శాంతియుత స్థితి కూడ ఏర్పడును. ఇదొక వాగ్దానము మాత్రమే. తప్పక ఇచ్చుననే భవిష్యవాణి కాదు. అవును ఇస్తానని అనక దీని నియమములను పాటించిన వారికి తప్పక ఇస్తానని సూచించెను. ఆ నియమములు ఏమిటి? అల్లాహ్ తఆలా ఇట్లనెను. వారు నన్ను ఆరాధింతురు. అన్యారాధన నుండి పూర్తిగా దూరముందురు. వారు ఆరాధన చేయనప్పుడు, పూర్తిగా అన్యారాధన నుండి దూరముండకపోయినచో వారీ వాగ్దానము నుండి సంపూర్ణ రీతిలో లబ్ది పొంద లేరు. ఖిలాఫత్ ఉన్నప్పటికి వారు ఖిలాఫత్ నుండి ఎలాంటి ప్రయోజనమును పొందలేరు. నియమములు పాటించనివారు, నిబంధనలను పాటించనివారు కూడ ప్రయోజనంను పొందలేరు. చివరి కాలములో ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడునని పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా కూడ స్పష్టమగును. ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడునని హదీసుల ద్వారా కూడ తెలియును. ఇది శాశ్వత ఖిలాఫత్. నా తరువాత ఖిలాఫత్ ఏర్పడును, అది శాశ్వతముగా వుండునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ చాలా స్పష్టముగా తెలియజేసిరి. కాని ఖిలాఫత్ వాగ్దానము నుండి లబ్ది పొందుటకు, ఈ బహుమానము నుండి భాగ్యము పొందుటకు తమ పరిస్థితులను మార్చుకోవాలని అల్లాహ్ తఆలా వెంటనే సూచించెను. కేవలం ముస్లిం అనబడుట, బాహ్యముగా విశ్వాసమును ప్రకటించుట ఖిలాఫత్ బహుమానమును పొందుటకు అర్హత కాదు. ఆరాధన హక్కు చెల్లించుటకు, అన్యారాధన నుండి దూరముండుటకు నమాజ్ సలుపుము, జకాత్ చెల్లించుము, ప్రవక్తకు విధేయులైనప్పుడే మీరు అల్లాహ్ తఆలా కరుణను పొందగలరని అల్లాహ్ తఆలా బోధించెను.

ప్రవక్త విధేయత గురించి మరో విషయమును కూడ గుర్తుంచుకోవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నియమించిన

అధికారి విధేయత వహించిన వ్యక్తి నా విధేయత వహించెను. నేను నియమించిన అధికారి అవిధేయత వహించిన వ్యక్తి నా అవిధేయత వహించెను. ఖిలాఫత్ వ్యవస్థ వలన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన అతి పెద్ద అధికారి ఖలీఫాయే అగును. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల విధేయత చూపినట్లుగానే ఖిలాఫత్ పట్ల కూడ విధేయత చూపవలెను. కాని ఇక్కడ ప్రపంచపు నాయకుల సహాయముతో బలవంతముగా ఇతరులనుండి లాగుకొని ఏర్పడిన ఖిలాఫత్‌కు ఇది వర్తించదు. ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ చర్చయే ఇచట గలదు. మసీహ్ మౌవూద్ అవతరించిన తరువాతయే ఈ ఖిలాఫత్ ఏర్పడునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో స్పష్టముగా తెలియజేయడం జరిగింది. వారి నుండే ఖిలాఫత్ పరంపర ప్రారంభము కావలసి ఉండెను. ఎందుకనగా వారు కాతముల్ ఖుల్ఫా. మసీహ్ మౌవూద్ మరియు ఖిలాఫత్ యుద్ధాలు చేయరు. దౌర్జన్యం చేయరు. నమాజ్‌లను సల్పుమని సూచించును. ధార్మిక వ్యాప్తి కొరకు దేవుని దాసుల హక్కులను చెల్లించుటకు జకాత్‌తో పాటు ఇతర ఆర్థిక త్యాగాలను చేయుమని సూచించును. ఇటువంటి ఖిలాఫత్ నేడు అహ్మదియ్య జమాఅత్‌లో మాత్రమే కొనసాగుచున్నది.

ప్రవక్తపట్ల విధేయత చూపడంలో గల ఉద్దేశం అందరిని ఒకే త్రాటిలో సమకూర్చడం. ఈ లక్ష్యము కూడ ఖిలాఫత్ లేకుండా పూర్తి కాజాలదు. ఇతర ముసల్మానులు నమాజ్‌లు సల్పుతుంటారు. కాని వారిలో ఐక్యమత్యం లేకపోవడం వలన వారి హృదయాలు ఇతరుల పట్ల పగిలిపోయి ఉన్నవి. ఒకే సిద్ధాంతమును కల్గి ఉన్నప్పటికి కూడ చిన్న చిన్న విషయాలలో విభేదాలు ఏర్పర్చుకున్నారు. ఉలమాలు గద్దెలను స్వాధీనపర్చుకోవడం కోసం, వారి స్వప్రయోజనాలను పొందడం కోసం ప్రత్యేకించి పాకిస్తాన్‌లో రాజకీయ అధిపత్యం పొందడం కోసం పరస్పరం తగాదపడుతుంటారు. ఈ పరిస్థితియే వారిని అనుసరించే వారిలో నెలకొంటుంది. కొంత కాలం నుండి పాకిస్తాన్‌లో నిరసనలు కొనసాగుచున్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకముగా ప్రదర్శనలు చేయుచున్నారు. ఆ తరువాత ఉలమాలు రెండు వర్గాలలో విడిపోయారు. ఒకరు లబ్బేయిక్ యా రసూలుల్లాహ్ అనే నామముతో అధిపత్యం కోసం పోరాటం చేస్తుండగా మరొకరు కత్మేనబువ్వత్ పేరుతో తమ కార్యకలపాలను మేరుగు పర్చుకోవడం కోసం ప్రయత్నిస్తున్నారు. స్వప్రయోజనాలను పొందుటకు ప్రయత్నిస్తున్నారు. ప్రజలు ఎలాంటి వారిని అనుసరిస్తున్నారో తెలియని అయోమయంలో ఉన్నారని ఒక టీ.వి చానల్ ప్రసారాలు కూడ చేసింది. ప్రజల కోసం, ముస్లిం సమాజం కోసం వీరు ధార్మిక స్థిరత్వం కోసం ప్రయత్నించు వారేనా?. వీరు సరైన మార్గదర్శనం చేయుదురా?. ఇలా ఎన్నడు కాదు. ఎందుకనగా వీరే స్వయముగా భ్రష్టులైపోయారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అహదీస్ ప్రకారం వీరు భ్రష్టులైపోయారు. ఆ కాలపు ఉలమాలు అధములుగా మారుదురు. జకాత్ చెల్లించినను దానిని ఏ విధముగా ఖర్చు చేయాలనే విషయం ప్రభుత్వానికి తెలియదు. పేదలలో ఖర్చు చేయుచున్నామని ప్రభుత్వం ప్రకటిస్తుంది. కాని కొన్ని వందల కోట్ల రూపాయిలు జకాత్ ఫండ్ నుండి దోచుకోవడం జరుగుతుంది. మీడియా ద్వారా ఈ విషయం ప్రసారమవుతుంది. ఇస్లాంను ప్రచారం చేయాలనే ఆలోచన వీరికి రానేరాదు. ఇస్లాం పేరుతో ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వాలు ఇంధన ధనముతో ఏం చేస్తున్నాయో చూడండి. వారి నుండి ఎలాంటి ఇస్లాం సేవా కార్యక్రమాలు కొనసాగడం లేదు. ఇలాంటి కార్యక్రమాలు త్యాగస్ఫూర్తితో ఏదేని సంస్థ చేయుచున్నచో అది కేవలం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఒక్కటే. ఈ వ్యవస్థ కూడ ఖిలాఫత్ వ్యవస్థ ఉన్నప్పుడే కొనసాగుతుంది. ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పడాలని ధార్మిక పండితులలోని నిర్మల మనస్కులు కొందరు అంటారు. అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన వ్యవస్థను విశ్వసించాలని చెప్పినచో విశ్వసించుటకు సిద్ధముగా కాక వ్యతిరేకతలో ముందడగు వేస్తారు. ఈ వ్యతిరేకతతో కూడిన సంఘటన రెండు రోజుల క్రితం సియాల్కోట్‌లోని మన మస్జిద్‌లో సంభవించినది. మస్జిద్‌తో పాటు దాని వెంట వున్న గృహముపై రక్షకభటులు, ప్రభుత్వ యంత్రాంగ నాయకత్వములో మౌల్వీలు, వారి అభిమానములు కొందరు దాడి చేసి ధ్వంసం చేసిరి. ఎంతో ఉత్తమమైన కార్యమును చేసినట్లు భావించుకొంటున్నారు. ఇస్లాంను కాపాడడం కోసం వారు ఎంతో రక్తాన్ని దారపోసినట్లుగా భావిస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే పోలీసులు మూసివేసిన ఆ గృహాన్ని, అక్కడ ఎవరు లేకున్నను అటు పోలీసులు, ఇటు ఉలమాలు కలసి దానిని ధ్వంసం చేశారు. లోలోపల దానిని కూలగొట్టడం జరిగింది. పాకిస్తాన్ ఏర్పడడానికి పూర్వం అనగా సుమారు 100 సంవత్సరాల కన్న పూర్వం నిర్మించిన మస్జిద్ మరియు గృహం అది. అహ్మదీయులు నేడు నిర్మించిన నిర్మాణములు కావు అవి. గోపురాలను, మినారులను కూలగొట్టడానికి. ఇది వారి దుస్థితి. వ్యతిరేకతలో చాలా ముందున్నారు. ఇంకా మరికొన్ని మస్జిదులపై దాడి చేసి ధ్వంసం చేస్తామని ప్రకటన చేయుచున్నారు. హాఫిజ్‌లు, ఖారీలు, రాజకీయ పార్టీల నాయకులు అందరు చెప్పుకోవడానికి ఉలమాలే అయినను వారికి పవిత్ర ఖుర్ఆన్ బోధనలను గూర్చి ఏ మాత్రం తెలియదు. వారు అవివేకులుగా మిగిలిపోవలసిందే. ఎందుకనగా వారు అల్లాహ్ తాలా అవతరింప జేసిన కాతముల్ ఖులఫాను మరియు నేటి కాలపు న్యాయ నిర్ణేతను వ్యతిరేకించడంలో నిమగ్నమై ఉన్నందున పవిత్ర ఖుర్ఆన్ బోధనల నుండి పూర్తి అజ్ఞానంలో ఉన్నారు. కేవలం పదాలను బట్టి పట్టడం జరిగింది. పవిత్ర ఖుర్ఆన్ బోధనలను అర్థం చేసుకొనుటకు వారి మెదడుకు తాళాలు వేయబడినవి. ఇది అల్లాహ్ తాలా నుండి ఒక శిక్షయే. ఈ విషయాన్ని వారు గ్రహించడం లేదు.

తగాదాలు గొడవల విషయానికి వచ్చినచో ఈ విషయంలో వారు ఎంతో ప్రావీణత్యను కల్గి ఉన్నారు. వారు ఏ స్థాయిలో అల్లరులు సృష్టించాలని భావించిన సృష్టించుకోవచ్చు, అందుకోసం వారు నూతన మార్గాలను కూడ ఎంచుకోవచ్చును. ఈ విషయంలో మేము ఏ విధముగాను వారితో పోటి పడలేము. ఇది వారి పరిస్థితి. వారి మస్జిద్‌లలో కూడ వారు పర్సపరం దూషించుకొందురు. అల్లరులు సృష్టించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తూ వారి మస్జిద్‌ల గౌరవానికి భంగం వాటిల్లునట్లు చేయుదురు. కేవలం అల్లాహ్‌ను ఆరాధించుటకు నిర్మించిన మన మస్జిద్‌లను కూడ వారు మూసివేయిస్తున్నారు. ఆ తరువాత ఒక ప్రణాళిక ప్రకారం దాడులు చేస్తున్నారు. కష్టాన్ని చేకూర్చుతున్నారు. వాటి గౌరవానికి కూడ భంగంను కల్పిస్తున్నారు. వారు తమ స్వప్రయోజనాలను ధార్మికతపై ప్రాధాన్యం ఇవ్వడం వలన బహిర్గతమవుచున్న ఫలితాలు ఇవి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం ఏర్పడినటు వంటి ఖిలాఫత్ వ్యవస్థను విశ్వసించనంత వరకు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూనే ఉంటారు. వారితో ఎలాంటి ప్రయోజనంను ఆశించలేము. కొంత మంది సహృదయులు గలవారు కూడ ఉంటారు. సేయింట్ నుండి ఒక మహిళ నిన్నటి రోజున విచారమును వ్యక్తపర్చిరి. అట్టి చర్యను ఖండించిరి. మౌల్వీలు, మౌల్వీ స్వభావ ప్రజలు, రాజకీయ నాయకులు ఆ మహిళతో ఏ విధముగా వ్యవహరించదరో రానున్న రోజులలో చూడవచ్చును. ఇలాంటి సహృదయులను ఇబ్బందులకు గురి చేయడంనే నేటి వరకు మనము చూస్తు వచ్చాము. చివరికి ఇలాంటి వారు రాజకీయమును వీడవలసి వస్తుంది లేదా క్షమాపణలను కోరవలసి వస్తుంది. ఈ విషయములో మనం మన మనోభావాలను వ్యక్తపర్చదలచినచో వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్మారకమును ధ్వంసం చేసిరి, ప్రభుత్వము దానిని స్వాధీనం చేసుకున్నది, కనుక మా మనోభవాల గురించి చెప్పదలచినచో గతము మాదిరిగానే మా సమాధానము ఇట్లు గలదు, ఇట్లు వుండవలెను. إِنَّمَا أَشْكُوا بَثِّي وَحُزْنِي إِلَى اللَّهِ (యూసుఫ్:87) నేను నా దుఃఖమును, విచారమును అల్లాహ్ సన్నిధిలోనే విన్నవింతును. దీనితో మాకు భావాత్మక సంబంధము నిస్సందేహముగా గలదు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో గొప్ప సంబంధమును వ్యక్తపరచుట కేవలం భవనములకు పరిమితం కాదు. వారి బోధనను ఆచరించడం, వారి తరువాత ఏర్పడిన ఖిలాఫత్‌తో కలిసివుండటయే అగును. ఖిలాఫత్ బహుమానముతో ప్రయోజనము పొందుటకు అల్లాహ్ తఆలా సూచించిన విషయములను పొందుట అవసరం. తమ ఆరాధన ప్రమానములను గొప్ప స్థాయికి చేర్చవలెను, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించవలెను. తమ విధేయత ప్రమానములను పెంచుకోవలెను. ఇందుకు మనము సదా కృషి చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఎవరో ఒకరు ఇట్లడిగిరి. ఖలీఫా ఎందుకు ఏర్పడతారు, ఉద్దేశమేమిటి? హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇచ్చిన సమాధానము సదా మన ముందుండవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంస్కరణ అని సమాధాన మిచ్చిరి. ఈ లక్ష్యమును గూర్చి వివరిస్తూ మరల వారిట్లు తెల్పిరి: ఆదమ్ నుండి మానవ పరంపర ప్రారంభమైనది. కొంత కాలనికి వారి ఆచరణాత్మక స్థితి బలహీన పడినప్పుడు మానవుడు తన జీవిత లక్షయువు ఉద్దేశమును, దైవ గ్రంథలక్ష్యమును విస్మరించి సన్మార్గమును వీడినందున అల్లాహ్ తాలా తన అనుగ్రహమును కురిపిస్తూ అవతారుల పరంపరను కొనసాగించి వారికి సన్మార్గమును చూపుతూ అంధాకారము నుండి దూరం చేసెను. మరల

వారిట్లు తెల్పిరి: వైభవపోతమైన గొప్పదనపు కిరణాలను ప్రదర్శించెను. ఒక జ్యోతి వలే ప్రపంచములో విజ్ఞానంను మరల స్థిరపర్చెను. విశ్వాసమును తేజస్సుతో కూడిన విశ్వాసముగా మార్చెను. మొత్తానికి అల్లాహ్ తఆలా పద్ధతి ఈ విధముగనే కొనసాగుచున్నది. ఒక కాలము గడిచిన తరువాత గత ప్రవక్త బోధనను ప్రజలు మరచిపోయినప్పుడు సన్మార్గము, విశ్వాస సామాగ్రి, విజ్ఞాన కాంతిని ప్రజలు కోల్పోతారు. ప్రపంచములో అంధకారము, దుర్మార్గము, నేరము, పాపములు రాజ్యమేలినప్పుడు అల్లాహ్ తఆలా లక్షణములు ఉ ప్పొంగును. ఒక మహా గొప్ప వ్యక్తిచే క్రొత్తగా ప్రపంచములో అల్లాహ్ తఆలా విజ్ఞానమును స్థాపించి దైవ ఉనికి పట్ల స్పష్టమైన వేలాది సాక్ష్యములు సంకేతముల రూపంలో చూపబడును. కనుమరుగైన విజ్ఞానం, తప్పిపోయిన ధార్మికత, పవిత్రతను మరల ప్రపంచములో స్థిరపర్చును. ముస్లిమేతరులతో పాటు ముస్లిములలో కూడ విశ్వాసము అంతమైనది, ధార్మికత అంతమైనది. అందుకే ఈ కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ఖాతముల్ ఖులఫాను పంపెను. వారు దానిని స్థిరపర్చిరి. మరల వారిట్లు తెల్పిరి: ఒక గొప్ప విప్లవం సంభవించును. ఆ దైవ సాంప్రదాయం ప్రకారమే ఈ పరంపర ప్రారంభమైనది. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

దైవ ఉనికి గొప్ప నిదర్శనములు చూపుటకు, దైవ ఏకత్వమును మరల స్థాపించుటకు, సద్గుణములను నూతనంగా ఏర్పాటు చేయుటకు అల్లాహ్ తఆలా ప్రాచీన పద్ధతి ప్రకారము మన సంస్థ ఏర్పాటు చేయబడెను. ముస్లిములలోని అధికుల ఆచరణ స్థితి చేడిపోయినట్లు, సమాధులను పూజించుచున్నట్లు, అన్యారాధన, దురాచారములలో నిమగ్నమైనట్లు మనము చూస్తున్నాము. నేరములు, పాపములు సాధారణమైపోయినవి. పత్రికలలో వార్తలు వ్రాయబడుచున్నవి. కాని నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో మార్గదర్శనం కోసం, అంధాకారముల నుండి ప్రజలను కాపాడడం కోసం అవతరింప జేసిన వారిని వీరు స్వీకరించుటకు సిద్ధముగా లేరు. గోప్యమైన అన్యారాధనలో మునిగి పోయారు. ఉత్తమ గుణగణాల ఆనావళ్ళు కూడ కనిపించడం లేదు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చివరి పంక్తి సదా మనలో చైతన్యం కల్పించవలెను. అదేమనగా ప్రంచములో పాపములు, నేరములు, అశాంతి వ్యాపించినప్పుడు, సద్గుణములు అంతమైనప్పుడు అల్లాహ్ తఆలా ప్రాచీన పద్ధతి మేరకు మన ఈ సంస్థ ఏర్పడెను. ఇటువంటి సమయములో అల్లాహ్ తఆలా తన ప్రియున్ని పంపి క్రొత్తగా ధర్మమును పునరుద్ధరించును. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి తమలో ఈ మార్పులు చేసుకోనిచో చాలా విచారకర విషయము. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌తో ముడిపడివున్న విషయములు, పనులు చేయాలని సూచించిన వాటి ప్రకారము మనము మన జీవితము గడుపుటకు ప్రయత్నించుచున్నామా లేదా అని మనము సదా ఆత్మ పరిశీలన చేసుకోవలెను. మన ఆరాధనలు ఎట్లున్నవని మనము చూడవలెను. మన నమాజుల స్థాపన ఎట్లున్నది. మన మాటలు, పనులు అన్యారాధనతో దూరమున్నవా లేవా, మన త్యాగముల ప్రామాణికములెట్లున్నవి, మన విధేయత ప్రామాణికములెట్లున్నవి? అల్లాహ్ తఆలా అతని ప్రవక్త ఆశించిన విధముగా మనము ఆయా ప్రమాణములను పొందుచున్నామా లేదా? ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ సంస్థలో చేరిన వారి పట్ల ఆశించుచున్న ప్రమాణములను చేరుకొనుటకు మనము ప్రయత్నించు చున్నామా లేదా. ఆరాధనలు, ప్రార్థనల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ఇట్లు గలదు.

హజ్రత్ అబూహురైర (రజి) ఇలా ఉల్లేఖించిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ప్రళయ దినమున అన్నిటి కంటే ముందు నమాజ్ గురించి ప్రశ్నించబడును. ఇది ఒప్పుగా తేలినచో అతడు సఫలమగును. అతడు మోక్షము పొందును. ఈ లెక్క సరిగా లేనిచో అతడు విఫలమై, నష్టము పొందును. ఒకవేళ అతని ఫర్జ్ నమాజ్‌లలో ఏవైన తగ్గుదల ఉన్నచో నా దాసుడు ఏమైన నవాఫిల్ సల్పినాడా లేదా చూడండి అని అల్లాహ్ తాలా ఆదేశించును. ఒకవేళ నవాఫిల్ ఉన్నచో వాటి ద్వారా ఫర్జ్ నమాజ్‌లను పూర్తి చేయమని అల్లాహ్ తాలా ఆదేశించును. ఈ విధముగా అతని ఇతర కార్యముల పరిశీలన జరుగును. వాటని పరీక్షించడం జరుగును. ప్రార్థనకు ఇంతటి ప్రాధాన్యత గలదు. ఇది రమజాన్ మాసం అయినందున ప్రతి ఒక్కరికి నమాజ్‌ల వైపు, మస్జిద్‌ల వైపు ప్రత్యేక శ్రద్ధ ఏర్పడుచున్నది. కాని ఇవి రమజాన్ మాసం వరకే ప్రత్యేకించబడిన అంశాలు కావు. అల్లాహ్ తాలా కేవలం రమజాన్ మాసపు నమాజ్‌లను గూర్చియే ప్రశ్నించదు. పూర్తి జీవితంలో సల్పవలసిన నమాజ్‌లను గూర్చి ప్రశ్నించును. ఇది ఎంతో విచారించ దగిన విషయం.

తన దాసులపై అల్లాహ్ తాలా అమితమైన కరుణను కల్గి ఉన్నాడు. ఫర్జ్ నమాజ్‌లలో ఏవేని తగ్గుదల ఉన్నచో నవాఫిల్ ద్వారా వాటిని పూర్తి చేయును. మానవ స్వభావం వలన మానవునిలో కూడ ఆటుపోట్లు ఏర్పడుతుంటాయి. కొన్ని సందర్భాలలో వాటి హక్కులను చెల్లించనిచో జీవితంలో ఆచరించిన నవాఫిల్ ద్వారా అల్లాహ్ తాలా ఆయా ఫర్జ్‌లను పూర్తి చేయును.

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు నేను విన్నానని హజ్రత్ జాబిర్ రజియల్లాహు అన్‌హు ఉల్లేఖించిరి. నమాజును వీడిన వ్యక్తి అన్యారాధన, అవిశ్వాసమునకు దగ్గరగును. ఇది చాలా భయానక స్థాయి. అల్లాహ్ తఆలాకు అతి అయిష్టమైనది అన్యారాధన. అన్యారాధనను అల్లాహ్ తఆలా క్షమించదు. ఇటువంటి నేరమునకు పాల్పడి మనము అల్లాహ్ తఆలా బహుమానమైన ఖిలాఫత్‌తో ప్రయోజనము పొందగలమా. పొందనే పొందలేము.

నమాజ్ ఎట్లుండవలెను, దీని వాస్తవికత ఏమిటి, స్ఫూర్తి ప్రమాణమేమిటి అను విషయమును తెలుపుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

కొందరు మస్జిదులకు కూడ వస్తారు, నమాజులు కూడ చదువుతారు, ఇస్లాం ఇతర సూత్రములను కూడ పాటిస్తారు. కాని అల్లాహ్ తఆలా సహాయ, సహకారము వారికి లభించదు. వారి ప్రవర్తనలు, అలవాట్లలో ఎటువంటి స్పష్టమైన మార్పు కనిపించదు. నమాజ్ సల్పువారి అలవాట్లలలో, అభిరుచులలో ఒక స్పష్టమైన మార్పు రావలెను. ఫలితముగా వారి నమాజ్‌లు నామమాత్రమైనవి గావని తెలయును. ఎందుకనగా దైవాదేశములను పాటించుట ఒక బీజము వలె వుండును. దాని ప్రభావము ఆత్మ, బీజము వలె ఉండును, కావున దాని ప్రభావం ఆత్మపై పడును. ఏ విధముగానైతే విత్తనమును విత్తినచో అది ముందుగా మొలకెత్తి ఆ తరువాత మొక్కగా మారును. అదే విధముగా మన ఆత్మపై, శరీరముపై మన ఆలోచనల, ఆచరణల బాహ్య ప్రభావం తప్పకుండా పడును. ఒక వ్యక్తి పంటను విత్తినప్పుడు ఎంతో కష్టపడి విత్తనములు విత్తును. ఒకవేళ ఒకటి రెండు నెలలలో ఆ పంటకు పూత వంటివి రానిచో ఆ విత్తనాలు నాసిరకమైనవని అర్థమవుతుంది. ఆరాధనల స్థితి కూడ ఇలాగే ఉండును. ఒక వ్యక్తి దేవున్ని ఏకేశ్వరుడని విశ్వసించినప్పుడు, నమాజ్‌లు సల్పినప్పుడు, ఉపవాసములు పాటించినప్పుడు చూడడానికి దైవాదేశములను తూచ తప్పకుండా పాటించునట్లు కనిపించునప్పుడు దేవుని సహాయ సహకారములు అతనికి లభించనప్పుడు అతడు విత్తిన విత్తనం నాసిరకమైనదని భావించవలెను. కావున ఈ విషయాన్ని మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. తమ ఆచరణల, తమ నడవడికల సత్ప్రవర్తనల ద్వారా అల్లాహ్ సామీప్యంనం పొందుటకు ఎల్లప్పుడు కృషి చేయవలెను. ఒకవేళ మనలో పరివర్తనం వస్తున్నచో మన నమాజ్‌లు మనకు లాభమును చేకూర్చుతున్నాయి. మనము అల్లాహ్ సామీప్యంనకు దగ్గరవుచున్నామని అర్థం. ఒకవేళ బాహ్య పరిణామాలలో మార్పులు లేకున్నచో మన నమాజ్‌లు మనకు ఎలాంటి ప్రయోజనంను చేకూర్చడం లేదని అర్థం. అంతేగాక మనము దేవుని సామీప్యం నుండి దూరముగా ఉన్నామని అర్థం.

నమాజ్ వాస్తవికతను తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నమాజ్ వాస్తవానికి దుఆయే. దైవ స్మరణ, దైవ వైభవము, దైవ పవిత్రత, క్షమాపణ, దురూద్‌తో పాటు అతి వినయముతో కొనసాగును. మీరు నమాజ్ చదివినప్పుడు అజ్ఞానుల వలే కేవలం మీరు అరబీ భాషలోనే దుఆలు చేయకుము. అనగా అరబీ భాష మీ మాతృ భాష కాదు. అరబీ అర్థం కానివారు కేవలం అరబీ పదాలనే ఉచ్చరిస్తూ కూర్చోకండి. ఎందుకనగా అలా చేసినచో హృదయ పరివర్తనం జరుగదు. దుఆ చేయువారి హృదయం పరివర్తనం చెందు విధముగా వారి హృదయం పరివర్తనం చెందదు. అందుకు గల కారణం వారి దుఆలు, వారి నమాజ్‌లు కేవలం నామ మాత్రమమై ఉండును. వాటిలో ఎలాంటి వాస్తవికత ఉండదు. కాని మీరు నమాజ్ సల్పునప్పుడు కేవలం దైవ శాసనము ఖుర్‌ఆన్, ప్రవక్త వాక్కులు అయిన నిర్ణీత దుఆలను యాచించుము, వాటిని అర్థం చేసుకొనుము. వాటి భావాన్ని గుర్తుంచుకొనుము. తద్వారా మీ మనస్సుపై కూడ వాటి ప్రభావం పడును. తరువాత ఇతర దుఆలన్ని తమ భాషలో వినమ్రతతో యాచించుము. తద్వారా ఈ వినయము, యాచన మీ హృదయమును ప్రభావితం చేయును. కొందరు స్వయముగా కొన్ని దుఆలను సిద్ధం చేసుకున్నారు. ఇతరుల దుఆలను గుర్తు చేయడం జరుగుతుంది. మరల వారిట్లనిరి. మీరు మీ ఇతర దుఆలను మీ

మాతృ భాషలోనే మనస్సు చలించునట్లుగా యాచించుము. ఫలితముగా మీ హృదయాలపై అట్టి వినయ, విధేయత ప్రభావం చూపును. మరల వారిట్లు తెల్పిరి: నమాజ్‌లో ఎంతటి వైభవము గలదనగా దీని వలన ఆకాశము మానవుని పై వాలును. అల్లాహ్ సామీప్యము లభించును. నమాజ్‌ను పూర్తి నియమములతో పాటించు వాడు నేను చనిపోయినానని భావించును. అతని ఆత్మ కరిగిపోయి దైవ ఆస్థానములో పడిపోవును. ఏ గృహములో ఇటువంటి నమాజ్ సలుపబడునో ఆ గృహము ఎన్నటికి నాశనము కాదు.

హదీసులలో ఈ విధముగా గలదు. ఒకవేళ నూహ్ (అ) కాలములో నమాజ్ ఉన్నచో వారు ఏనాడు నాశనమయ్యేవారు కాదు. మరల వారిట్లు తెల్పిరి. హజ్ యాత్ర కూడ నిబంధనతో కూడి ఉన్నది. కొన్ని నిబంధనల ప్రకారం హజ్ యాత్ర చేయడం జరుగుతుంది. అందరిపై ఈ సూత్రమును విధిగావించబడలేదు. అదే విధముగా ఉపవాస దీక్షను కొనసాగించుటకు నిబంధనలు గలవు. అనగా అనారోగ్యులు, ప్రయాణికులపై ఇది విధిగావించబడలేదు. ప్రయాణికులు తరువాత రోజులలో పూర్తి చేయవచ్చును. కాని కొందరు అనారోగ్యులు శాశ్వతముగా ఉపవాస దీక్షను పాటించు శక్తి కల్గి ఉండరు. జకాత్ కూడ నిబంధనతో కూడి ఉన్నది. ధనము ఉన్న వారే జకాత్ చెల్లించ వలసి ఉండును. కాని నమాజ్‌కు ఎలాంటి నిబంధన లేదు. మిగితా సూత్రములన్ని సంవత్సరానికి ఒక్కసారియే విధి గావించబడినవి. కాని నమాజ్ మాత్రం ప్రతి రోజు 5 పర్యాయములు విధిగావించబడినవి. అందుకే పూర్తి శ్రద్ధతో నమాజ్ సల్పనప్పుడు దాని శుభములు కూడ మనకు లభించవు. వాటి నుండి చేకూరవలసిన ప్రయోజనం చేకూరదు. అనగా నమాజ్‌ల నుండి. అంతేగాకుండా మీరు నాతో చేసిన బైఅత్ కూడ ఎలాంటి ప్రయోజనంను చేకూర్చదు. కావున మనము పొందవలసిన ప్రామాణికము ఇది.

అన్యారాధన నుండి దూరముండుమని అల్లాహ్ తఆలా మరల ఆదేశించెను. దీని గురించి ఒక కథనము గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తమ సమాజములో అన్యారాధన గురించి అనుమానముండెను. ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. అబాదా బిన్ నశ్యా షదాద్ బిన్ ఓస్‌ను గూర్చి ఇలా విధముగా తెలిపెను. వారు రోధించసాగిరి. మీరు ఎందుకు రోదించుచున్నారని వాస్తవమును అడిగి తెలుసుకోగా, వారు ఇలా సమాధానమిచ్చిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద విన్న ఒక విషయం నాకు గుర్తుకు వచ్చినది. అందుకోసమే నేను రోదించసాగాను. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా విన్నాను. నేను నా సమాజంను గూర్చి అన్యారాధన మరియు లోగుట్టు కోరికలను గూర్చి భయపడుచున్నాను. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! నీవు మీ తరువాత మీ సమాజం అన్యారాధనకు అలవాటునా అని ప్రశ్నించితిని. అందుకు హుజూర్ సల్లల్లాము అలైహి వసల్లం అవునని సమాధానమిచ్చిరి. ఆం నా సమాజం సూర్య చంద్రులను, నక్షత్రాలను, రాళ్ళను వంటి వాటిని పూజించదు కాని తమ ఆచరణలను ఇతరులకు చూపించుటకు చేయుదురు. మోసం చేయుదురు. కల్పితాలు అధికమైపోవును. నాటకీయ పరిణామములు ఏర్పడును. తమ ఆచరణలలో, కోరికలలో రహస్యముండును. ఒకవేళ వారిలో ఎవరైనా ఉపవాసదీక్షను పాటిస్తూ ఉదయంను పొందినచో ఒకవేళ అతనికి ఆ ఉదయపు వేళ ఏదేని మనోవాంచ ప్రేరేపించినచో అతడు అట్టి వాంచ కోసం ఉపవాస దీక్షను విడనాడి తన వాంచను తీర్చుకొనుటకు ప్రాధాన్యత నిచ్చును. ఉపవాసదీక్ష గురించి ఏ మాత్రం ఆలోచించడు. చూడడానికి ఉపవాస దీక్షను పాటిస్తున్నవాడుగా ఉండును. గత జుమా ప్రసంగంలో నేను ఇలాంటి ఒక సంఘటనను గూర్చి వివరించాను. తల్లిదండ్రుల కోసం ఉపవాస దీక్షను పాటించెదరు. మధ్యాహ్నవేళ హోటల్‌లో భోజనం చేయుదురు. సాయంత్రం నిక్షేపంగా కుటుంబ సభ్యులతో కలసి కూర్చొని ఇఫ్తార్ చేయుదురు. వారిని మించిన ఉపవాసకులు ఎవరు లేనట్లుగా వారు నటించెదరు. ఇది కొందరి పరిస్థితి. ఇక్కడి పత్రికల వారు కూడ ఇలాంటి వారిని గూర్చి వ్యాసాలు ప్రచురిస్తాయి. ఇది చాలా భయంకరమైన పరిణామం. ఒకవేళ మనము క్షుణ్ణముగా పరిశీలించినచో లోగుట్టు అన్యారాధనకు అనేక అంశాలు మన ముందుకు వచ్చును. మన మనోవాంచల వలనే కొన్ని సందర్భాలలో మన నమాజ్‌లు మన నుండి దూరమైపోతుంటాయి. మన ఉపవాసాలు కూడ ప్రాపంచిక సాకుల వలన మిగిలిపోతుంటాయి. ఒక నవయవకుడు నన్ను కలసి ఈ విధముగా తెలిపెను. నేను పిజా వ్యాపారం చేస్తుంటాను. కావున పిజా రుచిని నేను తప్పకుండా చూడవలసి ఉంటుంది. అందుకోసమే నేను ఉపవాసం ఉండలేక పోవచున్నాను. లేదా కొన్ని ఉపవాసాలను విడిచి పెట్టవలసి ఉంటుంది. ఇలాంటి వారి కొరకు ఇన్నాలిల్లాహి చదవడం తప్ప మరేమి చేయలేము. అహ్మదీయులమైన మన నుండి ఇలాంటి తప్పిదాలు జరుగకూడదు. ఇలాంటి విషయాలు విన్నప్పుడు వారికి ఏ విధమైన ఆలోచనలు వస్తాయో తెలియదు గాని నాకు మాత్రం చాలా సిగ్గుగా అనిపిస్తుంది. అల్లాహ్ తాలా అనుగ్రములను పొందగలమనే వాగ్దానము చేయుచున్నారు కాని అతని ఆదేశాలను ఆచరించుటలో వెనుకడుగు వేచున్నారు. ఇలా ఉన్నచో వారి వాగ్దానములు అసత్యమైనవి ఉండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లనెను. وَيَغْفِرُ مَا دُوْنَ ذٰلِكَ అనగా ప్రతి పాపము క్షమించబడును. కాని అన్యారాధన క్షమించబడదు. కనుక అన్యారాధన నుండి దూరముండుము. దానిని నిషేధిత వృక్షముగా భావించుము. ఇప్పుడు అన్యారాధనను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. మరల వారిట్లు తెల్పుచుండిరి. మరల ఇట్లనిరి. నోటితో لا اله الا الله పలికి హృదయములో వేలాది విగ్రహములను సమాకూర్చుకొనుట దైవ ఏకత్వము కాదు. ఎవరైతే ఒక పనికి, ఆలోచనకు, మోసమునకు దేవుని వలె గొప్పతనమిచ్చునో లేదా దేవుని వలె మానవున్ని నమ్ముకొన్నచో లేదా తమ మనసుకు దేవుని వలె వైభవమిచ్చినచో, ఈ పరిస్థితులన్నిటిలో దేవుని దృష్టిలో అతడు విగ్రహారాధకుడగును.

ఖిలాఫత్ బహుమానము పొందగోరు వారికి జకాత్, ధన త్యాగము తప్పనిసరి చేసెను. హదీసులో ఇట్లు గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ ఇబ్నె మసూద్ రజియల్లాహు అన్‌హు తెలిపిరి. ఇద్దరు వ్యక్తులపై తప్ప మరెవ్వరి గురించి ఈర్ష్య పడకూడదు. ఒకనికి అల్లాహ్ తఆలా ధనమిచ్చెను. దానిని అతడు సన్మార్గములో వినియోగించును. రెండవ వ్యక్తికి అల్లాహ్ తఆలా తెలివి తేటలు ప్రసాదించెను. దాని సహాయముతో అతడు ప్రజలలో తీర్పులు చెప్పును, ప్రజలకు వివేకము నేర్పించును. మరల హజ్రత్ హసన్ ఇట్లు ఉల్లేఖించిరి: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. మీ ధనమును జకాత్ చెల్లించి కాపాడుకొనుము. మీ అనారోగ్యములను దానధర్మములు చేసి స్వస్థత చేకూర్చుకొనుము. అనగా జకాత్ మరియు దాన ధర్మములను గూర్చి ప్రత్యేక శ్రద్ధను కల్పించడం జరిగింది.

కావున జకాత్ ఎవరిపై విధిగావించబడునో వారు తప్పకుండా జకాత్ చెల్లించెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా తెల్పిరి. జకాత్ అందరిపై విధి గావించబడలేదు. కాని ఎవరిపైనేతే విధి గావించబడలేదో వారు కూడ దానధర్మాల వైపుశ్రద్ధ చూపాలని తెలుపడమైనది. ఇక్కడి పేదవారికి, నిస్సహాయులకు చేయుతను అందించుము. నిస్సహాయులకు చేయుతనిచ్చు విషయంలో వారికి చేయుత నిచ్చి వారిలో ఐక్యత్యంను ఏర్పాటు చేయడం జరిగింది. ఎందుకనగా జకాత్ మరియు ఇతర దాన ధర్మాల ఖర్చును ఖిలాఫత్ వ్యవస్థ ద్వారానే సరైన విధానములో ఖర్చు చేయడం జరుగుతుంది. జమాఅత్ వద్ద ఇందుకు తగిన వ్యవస్థ కూడ గలదు. నిస్సహాయుల పట్టిక కూడ గలదు. వారికి ఉత్తమమైన రీతిలో సౌకర్యాలను చేకూర్చవచ్చును. జమాఅత్‌లలో ఇలాంటి నిస్సహాయులను గూర్చి శ్రద్ధ తీసుకొని వారిని గూర్చిన సమాచారమును కేంద్రానికి అందించాలి. సాధారణముగా ఇలాంటి వారి వివరములు అందుతుంటాయి. వర్తమాన ఖలీఫవద్ద వివిధ ప్రాంతాల సమాచారం కూడ ఉంటుంది. అనేకుల నుండి సమాచారం కూడ అందుతుంది. కొందరు స్వయముగా అర్జి చేసుకుంటారు. వారు తమ సామార్థ్యమునకు అనుకూలముగా అక్కడి ప్రజలకు చేయుతను అందిస్తుంటారు. వారికి కేంద్రము అనుమతి ఇస్తుంది. ఈ కారణం చేతనే ఆఫ్రికాలోని కొన్ని దేశాలలోని ప్రజలకు మరియు ఇతర దేశాలలోని నిస్సహాయులకు చేయుతను అందించుటకు జమాఅత్ తమ సౌకర్యాలను దృష్టియందుంచుకొని సహాయక చర్యలు చేపట్టుతుంది. వైద్య సదుపాయాలను కల్పిస్తుంది. విద్యా సదుపాయాలను ఏర్పాటు చేస్తుంది. అహార సౌకర్యాలు కల్పించుటకు కూడ తగిన ఏర్పాట్లు చేస్తుంది. అంతేగాకుండా జమాఅత్ సభ్యులు కూడ చాలా మంది తమ పేద సోదరులకు సహాయ సహకారములు అందించుటకు చాలా వరకు ఆర్థిక సహాయము చేస్తుంటారు. ఫలితముగా ఐక్యమత్యం ఏర్పడుతుంది. నమాజుల హక్కులు చెల్లించుట, జకాత్ చెల్లించుటకు మధ్య గల సంబంధమును తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

ప్రజలు తమ నమాజులలో రోధింతరు, తద్వారా వారు సహజంగానే వృధా పనుల నుండి దూరముందురు. సరైన నిబంధనలతో నమాజ్ సల్పినచో చెడు ఆలోచనలు పూర్తిగా దూరమగును. ఈ మలిన ప్రపంచము నుండి మోక్షము పొందుతారు. ఈ ప్రాపంచిక ప్రేమ తగ్గి అల్లాహ్ తఆలా ప్రేమ ఏర్పడును. తద్వారా مِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ వారు దైవ మార్గములో ఖర్చు చేస్తారు.

వ్యసనాల నుండి దూరముంటూ, వ్యసనాల కోసం ఖర్చు చేయకుండా ఉన్నప్పుడు ఆరాధనల వైపు శ్రద్ధ పెరుగుతుంది. ఒకవేళ వారు ధనవంతులే అయినచో ఆ తరువాత దైవ మార్గంలో ఖర్చు చేయుటకు ముందుకు వచ్చెదరు. **అనిల్ లఘ్వి మూరిజూన్** కు ఇదొక నిదర్శనం. వ్యసనాల నుండి దూరం ఉండడం మరియు వ్యసనాలను విడనాడడంను ప్రారంభించినచో ధన త్యాగాల వైపు శ్రద్ధ కలుగును. ఇతరులకు కూడ స్ఫూర్తి లభించును. ఎందుకనగా ప్రాపంచిక ప్రేమ తగ్గినప్పుడు దైవమార్గములో ఖర్చు చేయాలనే కోరిక అధికమగును. వారి వద్ద ఖారూన్ చక్రవర్తి ఖజానాలు ఉన్న కూడ వాటిని ఖర్చు చేయుటకు వెనుకాడరు. దైవ మార్గంలో ఖర్చు చేయుటలో ఏ విధముగా కూడ సంకోచించరు. కొందరు జకాత్ చెల్లించరు, పైగా తమ సమాజంలోని నిరుపేద సోదరులను గురించి ఏ మాత్రం పట్టించుకోరు. వారు ఆకలి దప్పికలతో అలమటించినను ఏమి పట్టనట్లుగా వ్యవహరించెదరు. ఇలాంటి వారు కొన్ని వేల మంది ఉంటారు. వాస్తవానికి అన్ని వస్తువులపై జకాత్ చెల్లించాలని అల్లాహ్ తాలా ఆదేశించెను. నగలు, ఆభరణాలుపై కూడ గలదు. ధనికులు, సరిసంపదలు గలవారికి గల ఆదేశమేమనగా తమ తమ ఖజానాలను క్షుణ్ణముగా పరిశీలించి జకాత్ చెల్లించాలి. అంతేగాని కేవలం నగదుపైనే కాదు. ఒకవేళ ఆ నగదును కూడ ఒక ప్రామాణికము ప్రకారం ఒక నిర్ణయిత సమయం వరకు జమా చేసి ఉంచినచో అట్టి నగదుకు కూడ జకాత్ చెల్లించవలెను. లేనిచో చెల్లించవలసిన అవసరం లేదు. అందుకోసమే అల్లాహ్ తాలా **అనిలఘ్వి మూరిజూన్** అని తెల్పినాడు. వారు జకాత్ చెల్లించినప్పుడే ఈ స్థితి వారిలో ఎప్పుడును. జకాత్ చెల్లించినప్పుడే వ్యసనాల నుండి దూరముండుటకు ప్రయత్నించడం జరుగుతుంది. నమాజ్‌లలో వినయ విధేయత కలుగును. ఒకవేళ వారు మనస్ఫూర్తిగా నమాజ్ సల్పుచున్నచో వ్యసనాల నుండి అట్టి నమాజ్ వారిని కాపాడును. వ్యసనాల నుండి దూరమైనప్పుడే ధన త్యాగాల వైపు వారి దృష్టి కేంద్రీకృత మగును. ఇలాంటి వారు వ్యసనాల నుండి కాపాడబడుదురు. ప్రతిది మరొకదానితో అనుసంధానమై ఉన్నది. మరల వారిట్లు తెల్పిరి. ఒక విధముగా చూసినచో జకాత్ చెల్లించడం ద్వారా వ్యసనాల నుండి దూరమున్న వారమగుదుము.

నమాజ్ వృథా విషయముల నుండి దూరముంచును. వృథా విషయముల నుండి దూరముండుట వలన అల్లాహ్ తఆలా ఆదేశములను ఆచరించు వైపు దృష్టి కలుగును. తమ ధనమును దుబారా ఖర్చు చేయకుండా అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేయుటకు ఆసక్తి కలుగును. అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేయడంతో మానవుడు అనేక వృథా పనుల నుండి కూడ దూరముండునని అల్లాహ్ తఆలా సూచించెను.

ఖిలాఫత్ బహుమానము పొందువారిలో విధేయత ప్రమాణములు మెరుగుపడాలని కూడ అల్లాహ్ తఆలా ఉపదేశించెను. ఒక హదీసులో హజ్రత్ ఉబాదహ్ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. మాకు ఇష్టమున్నా లేకున్నా మేము వింటాము, విధేయత వహిస్తాము, మేము ఎక్కడున్నా ఒక విషయములో హక్కుదారునితో జగడమాడము, సత్యమునే పాటింతుము లేదా సత్యమే పలుకుతాము, అల్లాహ్ తఆలా విషయములో నిందించు వాని నిందతో భయపడమని మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బైఅత్ (ప్రతిజ్ఞ) చేసితిమి. ఈ ప్రతిజ్ఞ కేవలం వారి(స) కోసము మాత్రమే కాదు. వారి తరువాత ఖిలాఫత్ వ్యవస్థకు వర్తించును, ఆ తరువాత నిర్వాహణ వ్యవస్థకు వర్తించును. మరొక హదీసులో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూహురైర (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: పేదరికంలో, ధనికస్థాయిలో, సంతోషంలో, దు:ఖములో హక్కును హరించినను, హక్కును చెల్లించినను ఇతరులకు ప్రాధాన్యత ఇచ్చినను లేదా తనకు ప్రాధాన్యత లభించినను చీదరించుకున్నను ప్రాముఖ్యత నిచ్చినను మొత్తానికి ఏ స్థితిలోనైన మీరు అధికారి ఆదేశంను వినడంను, అనుసరించడంను తప్పనిసరి. ఈ వినయ, విధేయతను గూర్చి తెల్పుచూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

అల్లాహ్, అతని ప్రవక్త మరియు అధికారుల పట్ల విధేయత వహించుము. విధేయతను సహృదయముతో అవలంభించినచో హృదయములో ఒక కాంతి, ఒక స్ఫూర్తి, ఒక ఆనందము, ఒక జ్యోతి ఏర్పడును. విధేయత చూపవలసినంతగా ఆసానాలు చేసి చూపనవసరం లేదు. కాని స్వచ్ఛమైన విధేయతై ఉండాలి. ఈ ఒక్కటే విధేయతయే చాలా కఠినమైనది. విధేయతలో తమ కోరికలన్నింటిని అణుచుకోవలసి వచ్చును. అలా కానిచో విధేయత అనబడదు. ఈ మనోవాంఛలే పెద్ద పెద్ద సాధకుల హృదయాలలో కూడ ఒక విగ్రహంల నిలుస్తుంది. కోరికలు ఉన్నచో అవి హృదయంలో విగ్రహంల నిలుచును. అలా జరిగినచో విధేయత అనేది సాధ్యం కాదు. మరల ఇట్లనిరి: సహాబ రిజ్వానుల్లాహ్ అజ్మయీన్ పై ఎలాంటి అనుగ్రహములు వర్షింపబడినవి. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఎంతటి విధేయతను ప్రదర్శించేవారు. వినయ విధేయత లక్షణాన్ని అనుసరించనంత వరకు, ఐక్యమత్యపు స్ఫూర్తి వారిలో నింపనంత వరకు ఏ జాతి కూడ ఒక జాతిగా గుర్తించబడదు. ఒకవేళ సూచనలకు భిన్నముగా నడుచుకొనుచూ, విభేదాలు సృష్టించుచున్నచో అది క్షీణించిపోవుచున్నదని ఒక సంకేతము. విభేదాలు, మనస్పర్థాలు ఉన్నచో తిరోగమణంతో పాటు దిగజారుగుడు తనం ఏర్పడును కాని అభివృద్ధి వైపు అడుగు వేయలేదు. ముసల్మానులు బలహీనపడుటకు, దిగజారిపోవుటకు గల ముఖ్య కారణం వారిలో గల పరస్పర విభేదాలు, అంతర్గత కలహాలు. అందుకే విభేదాలను విడిచిపెట్టి, ఎవరిని అనుసరించాలని అల్లాహ్ తాలా సూచించెనో వారిని అనుసరించినచో ఏ కార్యమును తలపెట్టాలన్నా ఆ కార్యము పూర్తి అవుతుంది. అల్లాహ్ తాలా హస్తము జమాఅత్‌పై ఉండును. అందులో గల రహస్యము కూడ ఇదే. అల్లాహ్ తాలా ఐక్యతను ఇష్టపడును. విధేయత చూపనంత వరకు ఐక్యత సాధ్యం కాదు. దేవుని ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం కాలంలో అనుచరులు గొప్ప గొప్ప సలహాలు ఇచ్చేవారు. అల్లాహ్ తాలా వారిని ఆ విధముగానే సృష్టించెను. వారికి రాజకీయ పరిణామాల గూర్చి అవగాహన గలదు. ఎందుకనగా చివరికి వారిలో నుండి హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి), మొ।। వారు ఖలీఫాలుగా నియమితులైనప్పుడు , వారికి అధికారం లభించినప్పుడు వారు ఎంతో శ్రేష్టముగా పరిపాలన కార్యక్రమాలను కొనసాగించిరి. నిర్వాహాన కార్యకలాపాలతో పాటు ప్రభుత్వ బాధ్యతను కూడ ఎంతో గొప్పగా ఆచరించి చూపిరి. దీని ద్వారా వారు ఎంతటి ప్రజ్ఞావంతులో మనకు అర్థమవుతుంది. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమయంలో వారి పరిస్థితి ఎలా ఉండెననగా ఏ విషయములోనైన హుజూర్ (స) ఒక నిర్ణయాన్ని వెలువరిచినచో వారు తమ వివేకములను, ఆలోచనలను వ్యర్థమైనవిగా భావించిఏ విధమైన సూచనలు చేసేవారు కాదు. దేవుని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన ఆదేశమునే వారు శిరసా వహించేవారు. వారి విధేయత ఎంతటి విచిత్రమైనదనగా, హుజూర్ (స) వజూ చేసుకున్న తరువాత మిగిలిన నీటిలో కూడ శుభములను అన్వేషించేవారు. వారి ఉమ్మును కూడ ఎంతో పవిత్రమైనదిగా భావించేవారు. ఒకవేళ వారిలో ఈ విధేయత, స్వీకరింపు లక్షణము లేనిచో ప్రతి ఒక్కరు తమ సలహాకే ప్రాధాన్యత ఇచ్చేవారు. ఫలితముగా విభేదాలు ఏర్పడేవి. చివరికి వారు ఈ స్థాయికి చేరుకునేవారు కాదు. మరల ఇట్లనిరి: అనుచరులలో పరస్పరం ఎలాంటి విభేదాలు, మనస్పర్థాలు, శత్రుత్వం ఉండేది కాదు. కావున నా దృష్టిలో షియా మరియు సున్నిల విభేధాలను అంతమొందించుటకు ఈ ఒక్క ఆధారము చాలును. ఎందుకనగా వారి ప్రగతి శీలత, వారి సఫలతలు వారు ఐక్యమత్యముగానే ఉన్నారని నిరూపిస్తున్నది. ఎవరిలో ఎవరికి ఎలాంటి శత్రుత్వము ఉండేది కాదు. అవివేక వ్యతిరేకులు ఇస్లాం ఖడ్గం ద్వారా వ్యాపించినదని ప్రచారం చేస్తుంటారు. కాని వారి వాదన సరైనది కాదని నేను తెల్పుచున్నాను. వాస్తవమేమనగా వారి హృదయ నాళాలు కూడ విధేయత అనే నీటితో పార్లి పొంగేవి. ఇతరుల హృదయాలను వారు గెలుచుకొనుటకు గల కారణం కూడ వారిలో గల ఐక్యత, విధేయత మాత్రమే. వారు కేవలం వారిని రక్షించుకొనుటకే ఖడ్గంను పట్టుకొనిరి. ఒకవేళ వారు ఖడ్గం పట్టుకోక పోయినను వారు కేవలం సంభాషణలతోనే ప్రపంచమును జయించేవారు.

అనగా హృదయము నుండి వెలువడిన ఉపదేశం ఇతరుల హృదయాలపై ప్రభావం చూపుతుంది. వారు ఒక సత్యాన్ని, నిజాయితిని స్వీకరించిరి. అది కూడ మనస్ఫూర్తిగా స్వీకరించిరి. అందులో ఎలాంటి కల్మషము, ప్రదర్శన లేకుండెను. వారి స్వచ్ఛతయే వారి విజయానికి కారణమైనది. ఒక సత్యవంతుడు సత్యంతో కూడిన ఖడ్గం నుండే ప్రయోజనం పొందుతాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రూపు రేఖలు ఎంతటి తేజస్సు భరితమనగా, వారి ప్రేమా పూర్వక, కాంతి పూర్వక వెలుగులు స్వయముగా ఇతరులను ఆకర్షించేవి. ఫలితముగా ఇతరులు ఎలాంటి అవరోధములు లేకుండానే వారివైపు ఆకర్షితులయ్యేవారు. ఆ తరువాత వారి అనుచరులు ఎంతటి విధేయతను ప్రదర్శించిరనగా, ఎంతటి స్థిరత్వపు మహత్యమును ప్రదర్శించిరనగా వారిని చూసిన ప్రతి ఒక్కరు వారిని అనుసరించే వారు. మొత్తానికి అనుచరులు నడిచిన నడవడిక, ఐక్యత నేడు కూడ అవసరమున్నది. ఎందుకనగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌఊద్

అలైహిస్సలాం హస్తముల ద్వారా సిద్ధము చేయబడుచున్న ఈ జమాఅత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జమాఅత్‌తోనే కలుపును. పైగా జమాఅత్ ఇలాంటి ప్రజల నడవడిక ద్వారనే అభివృద్ధి చెందుతుంది. స్వచ్ఛతతో ఈ బోధనలకు అనుగుణముగా అనుసరించుచు , విధేయతలో ఉన్నత ప్రామాణికమును ప్రదర్శించు వారి నడవడిక ద్వారానే జమాఅత్ అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇలాంటి వారి వలనే జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌గా గుర్తించబడి ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జమాఅత్‌తో కలువాలని ఆశించుచున్న మీరు తమలో అనుచరుల లక్షణములు కల్పించుకొనుము. విధేయత అంటే అలా ఉండాలి. ఐక్యత అంటే పరస్పరం ప్రేమాభిమానాలతో ఉండాలి. అన్ని విషయాలలో , అన్ని మార్గాలలో అనుచరులు ఎంచుకున్న విధానమునే మీరు ఎంచుకోగలరు.. ఈ విషయమును వారు (అ) ఆ సమయంలో తమ అనుచరులకు తెల్పుచుండిరి. కాని ఒకవేళ జమాఅత్ అభివృద్ధిని ఎల్లప్పుడు కొనసాగించదలచినచో ఖిలాఫత్ వ్యవస్థ శాశ్వతముగా ఉండునట్లు చూసుకోవలెను. అపై అట్టి ఉదాహరణలను కూడ నిలకడగా ఉండునట్లు చూసుకోవలెను. అప్పుడే గతంలో లభించిన సఫలతలు నేడు కూడ లభించును.

అల్లాహ్ తాలా అనుగ్రహములను పొందుటకు ఈ ప్రామాణికములను అనుసరించడం తప్పనిసరి. మన ఆరాధనల ప్రామాణికమును కూడ పెంచుకోవలసి ఉంటుంది. మన నమాజ్‌లను కూడ కాపాడుకోవలసి ఉంటుంది. తమ సంభాషణలను, ఆచరణలను అన్ని రకాల అన్యారాధనల నుండి పవిత్రముగా చేసుకోవలసి ఉంటుంది. తమ ధనమును కూడ అల్లాహ్ మార్గములో ఖర్చు చేయవలసి ఉంటుంది. అంతేగాకుండా ఖిలాఫత్ పట్ల చూపవలసిన విశ్వాసం, విధేయత ప్రామాణికమును కూడ ఎల్లప్పుడు కాపాడుకోవలసి ఉంటుంది. అప్పుడే మనము ఖిలాఫత్ యొక్క బహుమానములను మరియు దానితో అనుసంధానమైన అల్లాహ్ శుభములను పొందు వారమగుదుము. ప్రళయకాలం వరకు శాశ్వతముగా కొనసాగు ఖిలాఫత్‌తో అనుసంధానమై ఉండగలము. తదుపరి మన సంతానంను కూడ ఖిలాఫత్‌తో అనుసంధానం చేయువారమగుదుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ శాశ్వత ఖిలాఫత్‌ను గూర్చి శుభవార్త నిస్తూ ఇలా తెల్పిరి.

“మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకుండునది. నేను వెళ్ళే వరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము **బరాహీనే అహ్మదియ్యా** లో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానము అది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘమును ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ నుడివెను. కావున మీపై నా ఎడబాటు దినము తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్య వాగ్దానములు చేయువాడు. విశ్వాసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్ . అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు. ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది. అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యే వరకు ఈ ప్రపంచము ఉండును. నేను అల్లాహ్ వైపు నుండి ఒక శక్తి రూపములో అవతరించాను, మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర అకృతి దాల్చిన ఒక దైవ శక్తిని. నా తరువాత మరి కొందరు అవతరించెదరు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శించెదరు.

కావున అల్లాహ్ తఆలా మనకు ఖిలాఫత్ బహుమానమిచ్చెను. గత 110 సంllల నుండి అల్లాహ్ తఆలా శుభముల దృశ్యములు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేయబడిన వాగ్దానములను మనము చూస్తున్నాము. ఈ మార్గదర్శకాలను గుర్తుంచుకొంటూ ఖిలాఫత్ శుభములతో ప్రయోజనము పొందుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో వచ్చిన ప్రతి ఒక్కరిని అనుగ్రహించుగాక!

పాకిస్తానీయుల కొరకు గత వారము కూడ నేను దుఆ చేయాలని సూచించితిని. తమ నమాజులను, అదనపు ప్రార్థనలను, దైవ స్మరణను గతము కంటే అధికముగా చేయగలరని నేను మరల ప్రత్యేకంగా పాకిస్తానీయులకు చెప్పుచున్నాను. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

( 6వ పుట తరువాత చదువుము.)

తాలా యొక్క ఒక నూతన లక్షణమును తిలకించును. ఈ విధముగా ప్రతి సఫలత తరువాత అతడు ఒక నూతన లక్షణమును తిలకించును. అతనిలో మార్పు కూడ వచ్చును. **ఇన్నల్లాహ మ అల్లజీన అత్తఖౌ** అల్లాహ్ తాలా ధార్మికత కల్గిన వారి వెంటయే ఉంటాడు. పవిత్ర ఖుర్‌ఆన్‌లో తఖ్వా అనే పదము అనేక సార్లు ఉచ్చరించబడినదనే విషయమును గుర్తించాలి. అంతకు ముందు గల పదానికి అనుగుణముగా దాని అర్థం చేయడం జరుగుతుంది. ఇక్కడ మఅ అనే పదం ఉన్నది. అనగా అల్లాహ్‌తాలాకు ప్రాధాన్యత నిచ్చువారు అని అర్థం. అల్లాహ్ తాలా కూడ అతనికి ప్రాధాన్యత నిచ్చును. ప్రపంచములో గల అన్ని రకాల సమస్యల నుండి అతడు కాపాడును. కావున ప్రపంచములో మానవుడు అన్ని రకాల ఇబ్బందుల నుండి సమస్యల నుండి కాపాడబడుటకు ఏకైక మార్గం కేవలం ధార్మికతను అనుసరించడమేనని నా అభిప్రాయం. ఫలితముగా అతనికి ఎలాంటి లోటు ఏర్పడదు. కావున విశ్వాసి సఫలత అతనిని ప్రగతివైపు తీసుకవెళ్ళుతుంది. ఒకే చోట నిలకడగా ఉండదు. మరల వారిట్లు తెల్పిరి. అనేకుల పరిస్థితి పుస్తకాలలో వ్రాయబడింది. యుక్తవయస్సులో ప్రాపంచిక కార్యకలాపాలలో అధికముగా మ్రొగ్గు చూపేవారు. అయినా కూడ వారు ఏదేని దుఆ కోరుకున్నచో అది స్వీకరించబడేది. ఆ తరవుత వారి పరిస్థితియే మారిపోయింది. అందుకోసమే మీ దుఆల ఆమోదంపై గర్వించకూడదు. అందుకే దేవుని అనుగ్రహము, కరుణను గౌరవించవలెను. దుఆను స్వీకరించడం కూడ అతని అనుగ్రహముగానే భావించవలెను. అప్పుడు ఆ విషయముపై అహంకారంను ప్రదర్శించుటకు, గర్వించుటకు బదులు అల్లాహ్‌తాలా అనుగ్రహములపై దృష్టిని కేంద్రీకరించవలెను. మరల వారిట్లు తెల్పిరి: నిబంధన ఏమిటనగా సఫలత వలన ధైర్యం, ధీమ రెండు పెరుగును. అట్టి జీవితం నుండి ప్రయోజనంను పొందుటకు ప్రయత్నించాలి. అంతేగాకా జీవిత పరమార్థమును చేకూర్చుమని అల్లాహ్‌ను యాచించాలి. సఫలత లభించినప్పుడు లేదా దుఆ ఆమోదించబడినప్పుడు అల్లాహ్ తాలా లక్షణమును గూర్చి అధికముగా తెలుసుకొనుటకు ప్రయత్నించాలి. ఎందుకనగా అన్నింటికన్న అధికముగా ప్రయోజనం చేకూర్చు అంశం కేవలం అల్లాహ్ లక్షణాల పరిజ్ఞానమే. ఈ పరిజ్ఞానమే అల్లాహ్ తాలా యొక్క దయా కరుణల పట్ల అధ్యాయం చేయుటకు దోహదపడుతుంది. అల్లాహ్ తాలా అనుగ్రహములను ఎవరు కూడ అడ్డుకోలేరు. అత్యంత పేదరికం కూడ మానవున్ని కష్టాలకు గురి చేయును. అందుకోసమే అహదీసులలో ఈ విధముగా గలదు. **అల్ ఫఖ్‌రు సువాదుల్ వజ్‌హి** అనగా పేదరికం మానవున్ని రూపురేఖలను మార్చుతుంది. నల్లనివాడుగా మారుతాడు. లేదా అతి పేదరికం వలన మానవుడు ధార్మికత నుండి దూరంగా ఉంటాడు. మరల వారిట్లు తెల్పిరి. ఇలాంటి వారిని నేను స్వయముగా చూసాను. తమ అతి పేదరికం వలన వారు నాస్తికులుగా మారినారు. ఏదేని ఆపద వచ్చినచో విశ్వాసి దేవుని పట్ల చెడుగా భావించదు. అతడు దానిని తన తప్పిదముల ఫలితముగా భావించి అల్లాహ్ కరుణ, శుభము కొరకు వేడుకొనును. ఆ కాలము గడిచిపోయినప్పుడు అతని దుఆలు సత్ఫలితములనిచ్చును. ఆ బలహీన కాలమును అతడు మరచిపోక దానిని గుర్తుంచుకొనును. ధార్మికతను అవలంభించువారికి అల్లాహ్ సహకరించును. మనము ఈ జమాఅత్‌లో చేఇరనామని మాత్రమే గర్వపడకూడదు. నిజమైన ధార్మికత కలిగి, పుణ్యులైనప్పుడే అల్లాహ్ తఆలా తోడు, సహాయము లభించును. అల్లాహ్ తఆలా కూడ మానవుల దినచర్య సిద్ధము చేయును. మానవుడు కూడ తన పనుల దినచర్య సిద్ధము చేసుకోవలెను. సత్కార్యములలో ఎంత వరకు ముందడగు వేసినాడో గమనించవలెను.

రమజాన్‌లో ధార్మికతతో ఉపవాసముంటుడకు, ప్రార్థన చేయుటకు, ఇతర హక్కులు చెల్లించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించును గాక! అన్ని విధాలా ఈ రమజాన్ జమాఅత్‌నకు, ముస్లిములకు కూడ శుభదాకమగును. ప్రపంచము కొరకు కూడ ప్రత్యేకంగా దుఆ చేయగలరు. పాకిస్తాన్‌లో జమాఅత్ పరిస్థితుల దృష్ట్యా రోజు రోజుకు కఠినత్వము పెరుగుచున్నది. అల్లాహ్ తఆలా శుభము కలిగించుగాక! మనము ఉపవాసముల హక్కు చెల్లించువారమగుదుము గాక! ధార్మికతను పాటించుచు హక్కు చెల్లించువారమగుదుము. ప్రపంచము ఎంత వేగంగా యుద్ధము వైపు వెళుచున్నదనగా దీనిని నివారించుటకు ఎలాంటి సూచనలు కనిపించడం లేదు. అందుకే అల్లాహ్ తఆలా ముస్లిములను, అహ్మదీయులను ఈ యుద్ధపు దుష్ప్రభావముల నుండి రక్షించుగాక! ఇదే విధముగా ఇతర ప్రజలను దీని దుష్ప్రభావముల నుండి రక్షించుగాక! అల్లాహ్ తఆలా దృష్టిలో వీరి సంస్కరణకు ఏదైనా అవకాశమున్నచో సంస్కరణ అగుగాక! వీరు అల్లాహ్ తఆలాను గుర్తించి వినాశనము నుండి తప్పించుకొందురు గాక! (ఆమీన్)

## ప్రపంచ శాంతి, రక్షణ
## ప్రస్తుత క్లిష్టమైన సమస్యలు

హాలేండ్ (నెదర్ల్యాండ్) లోకసభలో 6 అక్టోబర్ 2015 తేదీన చేసిన ఉపన్యాసము

తషహ్హుద్, తఅవ్వుజ్ తరువాత హుజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

సమస్త గౌరవనీయ అతిథులకు అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు. మీరందరిని అల్లాహ్ తఆలా రక్షించుచు శుభములు కలిగించుగాక!

ఇక్కడ ఉపన్యాసము చేయుటకు నన్ను అహ్వానించినందుకు నేను మొదట ఈ ఆహ్వానితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపదలచినాను.

కొన్ని సమస్యలను నేడు మన కాలపు అన్నిటికంటే ముఖ్యమైన సమస్యలుగా చూపుచున్నట్లు మనము నేడు చూడవచ్చును. ఉదా॥ కొందరు గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల వైపు అధిక దృష్టి సారించుచున్నారు. మరి కొందరు పెరుగుచున్న వివాదములు, మారుచున్న ప్రపంచ క్లిష్టమైన పరిస్థితులపై ఆందోళన చెందుచున్నారు. కాని ప్రపంచ శాంతి, రక్షణయే ఈ కాలములో అన్నిటి కంటే పెద్ద సమస్య. నిస్సందేహముగా గడుచుచున్న ప్రతి రోజు ప్రపంచము క్లిష్టమైన, ప్రమాదకరముగా మారుచున్నది. ఈ పరిస్థితికి కొన్ని కారణాలు కూడ గలవు. ప్రపంచములోని అనేక ప్రాంతములను ప్రభావితం చేసిన ఆర్థిక సంక్షోభము ఆయా కారణములలో ఒకటి.

మరో కారణము న్యాయము, నిజాయితి లేమి తనము కూడ. కొందరు పాలకులు తమ పాలితులతోనే కాక ఇతర జాతీయులతో కూడ అన్యాయముగా వ్యవహరించుచున్నారు. కొందరు మత నాయకులు తమ కర్తవ్యములను సరిగ్గా చెల్లించక పోవడమే విశాల, మెరుగైన ప్రయోజనాలకు బదులు కాక స్వార్థములకు ప్రాధాన్యతనివ్వడం కూడ ఒక కారణము కావచ్చును. అంతార్జతీయ సంబంధములను సమీక్షించగా ధనిక, పేద దేశముల మధ్య గల వివాదమే కలహాలకు పెద్ద కారణముగా కనిపించును. శక్తివంతమైన దేశములు పేద దేశములకు వారి నిర్ణీత హక్కులు చెల్లించకుండానే వారి సహజ వనరుల నుండి లబ్ది పొందుచున్నారని మనము చూడవచ్చును.

కనుక ప్రపంచ శాంతికి అవరోధముగా మారుచున్న కారణముల సుదీర్ఘ పట్టిక కలదు. వాటిలో కొన్నిటిని నేనిప్పుడు ప్రస్తావించాను. ప్రస్తుత తరంలో అన్నిటి కంటే క్లిష్టమైన సమస్య ప్రపంచములో శాంతి లేకపోవడమేనని నేను నమ్ముచున్నాను. ముస్లిం దేశములే అందరి కంటే ఎక్కువ అశాంతిని ఎదుర్కొంటున్నాయి, ప్రపంచములో అశాంతికి మూల కారణం ముస్లిం ప్రపంచములో అశాంతి ఏర్పడడమేనని మీలోని కొందరు అభిప్రాయపడవచ్చును.

ఒక అంతర్జాతీయ ముస్లిం సంస్థ అనగా అహ్మదియ్య ముస్లిం సంస్థకు మార్గదర్శకున్ని అయినందున ఇందుకు నేను కూడ ఈ స్థితికి బాధ్యుడనని మీలోని కొందరు భావించవచ్చును. ఉగ్రవాద మూలాలు బయటపడడానికి, ఉగ్రవాదము పెరుగుటకు కారణము ఇస్లామీయ బోధనలేనని కూడ మీరు భావించవచ్చును. కాని ఈ ద్వేషము, అశాంతిని ఇస్లాంతో జోడించడం తీవ్ర అన్యాయమగును.

ప్రస్తుతం మతముల చరిత్రపై వివరంగా చర్చించుట నా ఉద్దేశం కాదు. అన్ని మతాలను సంక్షిప్తంగా పరిశీలించినచో సమయము గడిచిన కొద్ది ప్రతి మతములోని అనుచరులు తమ నిజమైన బోధనల నుండి దూరమైనందున అంతర్గత విభేదములు, వర్గపోరు తలెత్తెను. తద్వారా హింసలు అధికమై ఎంతో ప్రాణ నష్టము జరిగెనని మాత్రం నేను తప్పక చెప్పగలను.

ఈ వాస్తవికతను దృష్టి యందుంచుకొని సమయము గడిచిన కొద్ది ముస్లిములు సైతం ఇస్లాం నిజమైన బోధనల నుండి దూరమైనారని నేను మనస్ఫూర్తిగా అంగీకరించుచున్నాను. ఫలితముగా నిరాశ, పోటీతత్వం ఏర్పడెను. దీని మరిన్ని ఫలితములు వర్గపోరు, కఠినత్వము, అన్యా రూపంలో బహిర్గతమయ్యెను. అయినను ఒక స్వచ్ఛమైన ముస్లిం ఆలోచనా దృష్టితో ఇస్లాం క్షీణతను చూచి నా విశ్వాసము తగ్గదు. ఎందుకనగా 14 వందల సంవత్సరముల క్రితం క్రమేణా ఇస్లాం బోధనలలో సమతుల్యత లోపించి, ముస్లిములు ప్రవర్తనల సంక్షోభంలో పడిపోవుదురని ఇస్లాం స్థాపకులు హుజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. కాని దానికి తోడు ఆ ఆధ్యాత్మిక అంధకార కాలములో అల్లాహ్ తఆలా ఒక సంస్కర్తను మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్దీ రూపంలో పంపును, అతడు ఇస్లాం స్వచ్ఛమైన, శాంతియుత బోధనల వైపు మానవజాతిని తీసుకెళ్లునని కూడ వారు సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. హుజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ప్రకారము హుజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లాం స్వచ్ఛమైన, పూర్తిగా శాంతియుతమైన బోధనల జ్ఞానము ప్రసాదించెను. అందుకే నేడు అశాంతి, అందోళనను వ్యాపింపజేసే శక్తులతో అహ్మదీయులమైన మాకు సంబంధ లేదు. ప్రపంచములో శాంతి ఏర్పడాలని మేము ఆశించుచున్నాము.

ప్రపంచ స్థితిని మెరుగు పరచుటకు చికిత్స చేయాలని మేము కృషి చేయుచున్నాము. మానవ జాతిని ఏకము చేయాలని మేము కోరుచున్నాము. వివిధ ద్వేషములను, శత్రుత్వములను ఆప్యాయత, సామరస్యములో మార్చదలచిన వారము మేము. ప్రపంచ శాంతి స్థాపన కొరకు సాధ్యమైన ప్రతి ప్రయత్నము చేయదలచిన వారము మేము. పరస్పరం ఆరోపించుకోవడం, ఒకరు మరొకరిని రెచ్చగొట్టే బదులు వాస్తవము, కలకాలం నిలిచే ప్రపంచ శాంతి కొరకు మనము సన్నద్ధం కావలెనని ఒక ధార్మిక మార్గదర్శకునిగా నేను చెప్పదలచితిని.

ఈ కోణంలో దేవుని లక్షణములను తమలో కల్పించుకొనుటకు, అనంతరం వాటిని పూర్తిగా ఆచరించుటకు మానవుడు శక్తిమేర కృషి చేయవలెనని అహ్మదియ్య సంస్థ స్థాపకులు ఒక గొప్ప సూత్రమును మనకు తెలిపిరి.

మానవజాతి శాశ్వత అభివృద్ధి, ప్రగతి కొరకు ఇదొక ముఖ్యమైన విషయమని వారు సూచించిరి. దేవుని లక్షణములను పరిశీలించుటలోనే నిశ్చయముగా మానవజాతి ప్రాపంచిక, ఆధ్యాత్మిక అభివృద్ధి, ప్రగతి ఆధారపడియున్నది. దేవుడే సకల లోకాలకు సంరక్షకుడని తెలిపిన పవిత్ర ఖుర్‌ఆన్ మొదటి సూక్తితోనే ఈ యదార్థము స్పష్టమైనది. ప్రతి మానవునికే గాక సమస్త సృష్టికి అతడే పోషకుడు, ఆహారము నొసంగు, సర్వ స్థితికి కారకుడు. అతడు ముస్లిములకు మాత్రమే పోషకుడు కాడు, యూదులు, హిందువులతో పాటు కుల మతాలకతీతంగా సమస్త జాతులకు అతడే పోషకుడు.

తన సృష్టితో దేవుని ప్రేమ, ఆప్యాయత నిరుపమానమైనది, సాటిలేనిది. అతడు దయామయుడు, పరమకారుణ్యమూర్తి, శాంతికి మూలము కూడ. ఒక ముస్లిం స్వయముగా దేవుని లక్షణములను అలవర్చుకోవాలని సూచించినప్పుడు ఒక ముస్లిం మరొకరి నష్టమునకు కారకుడు కాలేడు. మానవజాతిని ప్రేమించాలని, ప్రతి వ్యక్తితో గౌరవము, ఆప్యాయత, అనురాగముతో వ్యవహరించాలని ఒక నిజమైన ముస్లిమును బాధ్యునిగా చేయును.

ఇస్లాం శాంతియుత ధర్మమైనచో పవిత్ర ఖుర్‌ఆన్‌లో యుద్ధమునకు

అనుమతి ఎందుకివ్వబడెను. అను ప్రశ్న తరచుగా అడుగుతారు. నేనిప్పుడు తెలిపిన విషయము ప్రకారము సరియైన కోణములో ఈ అనుమతిని అర్థము చేసుకోవలెను. శాశ్వత శాంతి స్థాపనయే ప్రాథమిక, అసలు ఉద్దేశము. దీనిని పొందుటకు కొన్ని సార్లు హెచ్చరించవలసిన లేదా శిక్షించవలసిన అవసరము కూడ యుండును. శాంతిని కొనసాగించుటకు, ఆత్మ రక్షణ కొరకే అల్లాహ్ తఆలా యుద్ధమునకు అనమతించెను. కనుక పవిత్ర ఖుర్‌ఆన్, ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హింస, కఠినత్వమును కొన్ని వర్గములు లేదా వ్యక్తులు జోడించుట తీవ్ర అన్యాయము. పవిత్ర ఖుర్‌ఆన్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను నిస్పక్షపాతంగా పఠించినచో ఇస్లాం అన్ని రకాల కఠినత్వము, రక్తపాతమునకు విరుద్ధమని తెలియును.

సమయభావము వలన దీనిని నేను వివరంగా తెలుపలేను కావచ్చును. కాని ఇప్పుడు నేను ఇస్లాంలోని కొన్ని ప్రాథమిక బోధనలను ప్రస్తావింతును. ఇస్లాం ఒక శాంతియుత ధర్మమని ఇవి నిశ్చయముగా నిరూపించును. నేనింతకు ముందే చెప్పినట్లు ఉగ్రవాదము, రక్తపాతమును ఇస్లాం ప్రోత్సహించునని ఒక విమర్శ చేయబడును. కాని ఇది పూర్తిగా వాస్తవరహితమైన ఆరోపణ. పవిత్ర ఖుర్‌ఆన్‌లోని అల్‌బఖరహ్ అధ్యాయపు 119వ సూక్తిలో ఆత్మ రక్షణ కొరకు చేయబడిన యుద్ధము మాత్రమే సముచితమైనదని అల్లాహ్ తఆలా తెలిపెను. ఇదే విషయమును అల్‌హజ్ అధ్యాయములోని 40వ సూక్తిలో స్పష్టముగా ఇట్లు తెలిపెను. దాడికి గురైన లేదా యుద్ధము బలవంతముగా రుద్ధబడిన వారికి మాత్రమే యుద్ధము చేయు అనుమతి నొసంగబడెను. ధార్మిక, అభిప్రాయ స్వేచ్ఛను స్థాపించుటకే అల్లాహ్ తఆలా ఇస్లామీయ ప్రభుత్వములకు యుద్ధము చేయుటకు అనుమతినిచ్చెను. కనుక మత సామరస్యము కొనసాగుచున్న ప్రాంతములో యుద్ధము చేయు అనుమతి లేదని అల్‌బఖరహ్ అధ్యాయపు 119వ సూక్తిలో అల్లాహ్ తఆలా ముస్లిములకు ఆదేశించెను. అందుకే ఒక ప్రభుత్వము లేదా దాని ప్రజలకు విరుద్ధముగా హింస, యుద్ధము, చట్టవ్యతిరేకతలో భాగస్వామి అగుట ఏ ముస్లిం దేశము, సంస్థ లేదా వ్యక్తికి హక్కు లేదు. యూరప్, పశ్చిమ దేశములలో ధార్మిక ఆధారముగా ప్రభుత్వములు లేవను విషయము సుస్పష్టమైనది. కనుక చట్టమును వ్యతిరేకించుట, ప్రభుత్వమును ఉగ్రవాద రూపంలో వ్యతిరేకించుట లేదా ఎటువంటి తిరుగుబాటుకు పాల్పడుట ఒక ముస్లిమునకు సముచితం కాదు. ఒక ముస్లమేతర దేశములో నివసించుచున్న వ్యక్తికి ధార్మిక స్వాతంత్ర్యయము లేదనే భావన కలిగినచో చట్టమును వ్యతిరేకించే హక్కు అతనికి లేదు, పరిస్థితులు అనుకూలంగా యున్న మరో ప్రాంతమునకు అతడు వలస పోవలెనని ఇస్లాం నిజమైన బోధన సూచించును.

పవిత్ర ఖుర్‌ఆన్‌లోని అన్నహల్ అధ్యాయములోని 127వ సూక్తిలో ముస్లిం ప్రభుత్వములను అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. ఎప్పుడైనా వారిపై దాడి జరిగినచో ఆత్మ రక్షణ మేరకు మాత్రమే వారు సమాధానము ఇవ్వవలెను. జరిగిన నేరము ప్రకారమే శిక్ష యుండవలెనని పవిత్ర ఖుర్‌ఆన్ బోధన స్పష్టముగా యున్నది. అన్ఫాల్ అధ్యాయములోని సూక్తి 62లో అల్లాహ్ తఆలా ఇట్లు బోధించెను. మీ శత్రువు దురుద్దేశముతో మీపై దాడి చేయుటకు సంకల్పించిన తరువాత అతడు మనసు మార్చుకొని సంధి కొరకు ముందుకు వచ్చినచో నీవు సత్వరమే అతని వినతిని స్వీకరించుచు, అతని ఉద్దేశమును విస్మరించి శాంతియుత సంధి కొరకు ముందంజ వేయుము.

అంతర్జాతీయ శాంతి, భద్రత స్థాపన కొరకు పవిత్ర ఖుర్‌ఆన్ ఈ బోధన ఒక గొప్ప సూత్రము. కేవలం అపోహకు గురై కొన్ని దేశములు ఒక దేశపు ఊహాజనిత దౌర్జన్యములకు వ్యతిరేకంగా కఠినత్వముతో కూడిన ప్రణాళికను ఆచరించిన అనేక ఉదాహరణలు నేడు ప్రపంచములో గలవు. "శత్రువు దాడి చేయకముందే మీరు దాడి చేయండి" అను సూత్రమును వారు ఆచరించుచున్నట్లు కనిపించుచున్నది. శాంతి స్థాపనకై గల అవకాశము పట్ల ఆశ ఊహాజనితమైనను దానిని వృధా చేయకూడదని ఇస్లాం బోధించును. పవిత్ర ఖుర్‌ఆన్ అధ్యాయము అల్ మాయిదహ్‌లోని 9వ సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. ఒక జాతి పట్ల మీకున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! యుద్ధ వాతావరణములో కూడ న్యాయము, నిజాయితి స్థాపన ఎంతో కీలకమైనది. యుద్ధము తరువాత విజయులు తప్పక న్యాయముతో వ్యవహరించవలెను, దౌర్జన్యమునకు పాల్పడకూడదు.

కాని నేడు ప్రపంచములో ఇటువంటి గొప్ప ప్రవర్తనల ఉదాహరణలు మనకు కనిపించడం లేదు. ఇందుకు భిన్నంగా విజయులైన దేశములు ఓటమికి గురైన దేశ ప్రగతి అవకాశములను పరిమితం చేసి, ఆయా జాతుల స్వాతంత్ర్యయము, అధికారమును నిలిపివేసే విధంగా ఆంక్షలు, శిక్షలు విధించుచున్నారు. ఇటువంటి చర్య అంతర్జాతీయ సంబంధములను తలక్రిందులు చేయుటకు కారణమగును. వాటి ఫలితము అశాంతి, ప్రతికూల ప్రభావములు తప్ప మరేమి యుండదు. సమాజములోని ప్రతి దశలో న్యాయమును స్థాపించనిదే శాశ్వత శాంతి ఏర్పడదను విషయము విధితమే. యుద్ధ ఖైదీలను యుద్ధ ప్రాంతము నుండి మరో ప్రాంతానికి తరళించుట సమంజసము కాదను ఒక ముఖ్యమైన ఇస్లామీయ బోధన అన్ఫాల్ అధ్యాయములోని 68వ సూక్తిలో మనకు లభించును. కనుక ఖైదీలను ఉగ్రవాదులు లేదా ఉగ్రవాద సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలించుచున్నందున వారు ఇస్లాం బోధనకు విరుద్ధముగా వ్యవహరించుచున్నారు. అందుచున్న సమాచారము ప్రకారము ఖైదీలుగా తీసుకెళ్లుటమే కాక ఆయా ఖైదీలను అతి క్రూరంగా హింసించుచున్నారు కూడ.

ఉగ్రవాద సంస్థల ఈ చర్యలు తీవ్రంగా ఖండించదగ్గవి. యుద్ధ ఖైదీలుగా బంధించే అవకాశము వచ్చినను వారితో మృదువుగా వ్యవహరించాలని, సాధ్యమైనంత త్వరలో వారిని విడుదల చేయాలని కూడ పవిత్ర ఖుర్‌ఆన్ బోధించుచున్నది.

శాంతి స్థాపన కొరకు మరో గొప్ప సూత్రము అల్‌హుజురాత్ అధ్యాయములోని 10వ సూక్తిలో ఇట్లు తెలుపబడెను. రెండు వర్గముల మధ్య ఏదేని వివాదము ఏర్పడినచో మరో జాతి లేదా వర్గము మధ్యవర్తి పాత్ర పోషించుచు ఆ వివాదమును సంధితో పరిష్కరించుటకు ప్రయత్నించవలెను. సంధి ఏర్పడిన తరువాత రెండు వర్గములలోని ఒక వర్గము అక్రమంగా సంధి నియమములను ఉల్లఘించినచో ఇతర వర్గములు ఏకమై క్రూరునికి ఆటంకముగా మారవలెను. ఇందుకు అవసరమున్నచో శక్తిని ఉపయోగించుటకు కూడ వెనుకాడకూడదు. అనంతరం క్రూరుడు వెనుకంజ వేసినచో అతన్ని నిందించుటకు లేదా అతనిపై ఆంక్షలు విధించే బదులు ఒక స్వతంత్ర జాతిగా, స్వతంత్ర సమాజముగా అభివృద్ధి చెందుటకు ప్రోత్సహించవలెను. ప్రస్తుత కాలములో ప్రత్యేకంగా పెద్ద శక్తులకు, అంతర్జాతీయ సంస్థలు ఉదా॥ ఐక్య రాజ్య సమితి వంటి సంస్థలకు ఈ సూత్రము ఎంతో ముఖ్యమైనది.

ప్రపంచ శాంతి స్థాపన కొరకు అంతర్జాతీయ స్థాయిలో మత సామరస్య వాతావరణమును ఏర్పాటు చేయుటకు ఆధారమైన మరో ముఖ్యమైన గొప్ప సూత్రము పవిత్ర ఖుర్‌ఆన్ అల్‌హజ్ అధ్యాయములోని 41వ సూక్తిలో ఇట్లు ప్రస్తావించబడెను.

యుద్ధమునకు అనుమతి ఇవ్వకపోయినచో మస్జిదులతో పాటు చర్చీలు, సన్యాస గృహములు, మందిరములు, ఇతర మతపరమైన ప్రార్థనాలయములన్ని ప్రమాదమునకు గురయ్యేవి. ఇస్లాంను మాత్రమే దృష్టిలో యుంచుకొని ఇస్లాం శక్తినుపయోగించు అనుమతి ఇవ్వక

మతమునకు అన్ని విధాలా రక్షణ కల్పించు ఉద్దేశముతో ఇచ్చెను. కనుక ఇస్లాం సర్వ మతాల స్వతంత్ర్యయము, సామరస్యము, రక్షణకు హామీ ఇచ్చునను విషయము వాస్తవమైనది. తనకిష్టమున్న మతము లేదా విశ్వాసమును ఆచరించు హక్కు ప్రతి వ్యక్తికి కల్పించును. సమాజములోని ప్రతి దశలో ప్రపంచములోని ప్రతి చోట ఐకమత్యము సృష్టించుటకు పవిత్ర ఖుర్ఆన్ బోధనల నుండి కొన్ని సూచనలను నేను మీ ముందు ప్రస్తావించితిని. శాంతి స్థాపన ఉద్దేశముతో ప్రపంచవాసులకు పవిత్ర ఖుర్ఆన్ అందించిన అద్భుత సూత్రములివి. ఇస్లాం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు ఆదర్శవంతముగా ఆచరించిన సూత్రములివి. సక్షిప్తముగా మరల తెలుపుచున్నాను. నేడు ప్రపంచానికి శాంతి, భద్రత అత్యంత ఆవశ్యకమైనది. మన హయాంలో ఇదే తక్షణ, అనివార్య సమస్య. మతము లేదా ఏ పేరున అయినను దౌర్జన్యము, హింస, అన్యాయమును నివారించుటకు సకల దేశములు, సమస్త వర్గములు ఏకము కావలెను. పరమతమును కించపరచు విషయము కూడ అభద్రత, అశాంతి ఏర్పడుటకు కారణమయ్యే అవకాశమున్నది. మతము పేరున నక్రమమని తెలిపి ఉగ్రవాద సంస్థలు ద్వేషించదగ్గ చర్యలకు పాల్పడుచున్నవి.

ప్రతి దేశము తన సామర్థ్యములను గుర్తించుటకు, ప్రగతి పథంలో నడుచుటకు మనము సమస్త జాతులతో న్యాయముగా వ్యవహరించ వలెను, వారికి సహకరించవలెను. అసూయ, వ్యాకులత, ఉద్రిక్తతతో కూడిన ప్రస్తుత వాతావరణము ధనార్జన అత్యాశ ఫలితమే. దీని గురించి పవిత్ర ఖుర్ఆన్ ఒక అద్భుత సూత్రమును సూచించుచు అత్యాశతో ఇతరుల ధనమును హరించకూడదని బోధించెను. ఈ బోధనను ఆచరించినచో తప్పక ప్రపంచ శాంతికి మార్గం సుగమం అగును. ప్రతి వ్యక్తి కుల మతాలకతీతంగా గౌరవము, మర్యాదతో జీవించుటకు సమాజములోని ప్రతి దశలో న్యాయ ఆవశ్యకతలను పూరించవలసిన అవసరమున్నది. అభివృద్ధి చెందిన దేశములు నేడు అభివృద్ధి చెందుచున్న దేశములలో పెట్టుబడులు పెట్టు ధోరణి అధికంగా కనిపించుచున్నది. ప్రకృతి వనరులు, తక్కువ ధర కూలీలను తమ దేశ లాభము, ప్రయోజనము కొరకు మాత్రమే ఉపయోగించు కోకుండా న్యాయంగా వ్యవహరించవలెను. స్థానిక ప్రజలు కూడ ప్రగతి, శ్రేయస్సు వైపు పయనించుటకు ఆయా దేశముల నుండి లభించిన లాభములలోని అధిక భాగమును తిరిగి ఆ దేశములలోనే పెట్టుబడిగా పెట్టవలెను. ఆయా పేద దేశముల సహాయ ఉద్దేశముతో అభివృద్ధి చెందిన దేశములు ఇలా చేసినచో పేద దేశములకు ప్రయోజనము చెందడమే కాక దీని లాభములు ఇరువురికి లభించును. అనగా తద్వారా పరస్పరం నమ్మకమైన వాతావరణము ఏర్పడును. నేటి నిరాశ, ఆందోళన తగ్గును. ధనిక దేశములు స్వార్థపరులు, పేద, నిస్సహాయ దేశముల నుండి అక్రమ ప్రయోజనములు పొందుచున్నవనే భావన కూడ ఇలా తొలగిపోవును. ఇంకా స్థానిక ఆర్థిక పరిస్థితి కూడ మెరుగుపడును. అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక స్థితి కూడ మెరుగుపడును.

దీని ద్వారా నిశ్చయముగా అంతర్జాతీయ స్థాయిలో ప్రేమానురాగము, సోదరభావము, ఐక్యత వాతావరణము ఏర్పడును. దీనిని మించిన విషయమేమనగా ఈ పద్ధతితో ప్రపంచ శాంతి స్థాపనకు పునాది పడును. ఇప్పటి నుండే ఇటు వైపు శ్రద్ధ చూపనిచో నేటి ప్రపంచ స్థితి ప్రపంచ యుద్ధమునకు దారితీయును. దాని దుష్ప్రభావములు మన సంతానము పై పడును. తద్వారా మన సంతానము మనల్ని క్షమించదు.

ఈ వినుతులతో నేను మీతో సెలవు తీసుకొంటున్నాను. అల్లాహ్ తఆలా ప్రపంచములో శాంతిని ఏర్పాటు చేయుగాక! అందరికి కృతజ్ఞతలు.

## జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో ప్రవేశ ప్రకటన 2018

సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం 1906లో "ధార్మిక శాఖ"ను ప్రారంభించిరి. అనంతరం అది జామిఅ అహ్మదియ్య (ధార్మిక కళాశాల)గా మారెను. ధార్మిక పండితులను, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుట దీని ఉద్దేశము. గత 112 సం॥ల నుండి ఈ జామిఅ నుండి వందలాది పండితులు, ముబల్లిఘీన్లు విద్యాభ్యాసం చేసి దేశ, విదేశాలలో ప్రచార బాధ్యతలు అందించిరి. నేటికి కూడ అందించుచున్నారు. అల్‌హందులిల్లాహ్. ఇన్షాఅల్లాహ్ ఈ పరంపర సదా కొనసాగును. ఈ పరంపరను కొనసాగించుటకు ప్రతి సం॥ జామిఅ అహ్మదియ్యలో విద్యార్థులకు ప్రవేశం కల్పించబడును. కనుక ప్రవేశము కొరకు ఉత్తరము వ్రాసి ప్రవేశ పరీక్ష Model Papers & Pattern తెప్పించుకోగలరు. తమ ప్రాంత ముబల్లిఘ్/ముఅల్లిమ్ గారితో పాఠ్యాంశము ప్రకారము మంచిగా సిద్ధము కాగలరు. ప్రవేశ నిబంధనలు ఇట్లు గలవు.

**(1)** ఔత్సాహికుడు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణుడగుట అనివార్యము. 10వ తరగతిలో కనీసం 50% మార్కులు పొందిన విద్యార్థులకే ప్రవేశము లభించును.

**(2)** ప్రవేశ పత్రమును జాగ్రత్తగా పూరించి 15 జులై 2015 వరకు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌కు రిజిస్ట్రి ద్వారా పోస్టు చేయవలెను. జామిఅ అహ్మదియ్య కార్యాలయము ప్రవేశ పత్రమును నిశితంగా పరిశీలించి ఔత్సాహిక విద్యార్థునికి వ్రాతపూర్వకముగా లేదా ఫోన్ ద్వారా సమాచారమందించును. సమాచారము అందిన యెడల 1 ఆగస్టు 2015 వరకు ఖాదియాన్ చేరవలెను.

**(3)** 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి వయసు 17 సం॥లు, ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణులైన వారికి 19 సం॥లు మించరాదు. వయసు విషయములో పవిత్ర ఖుర్ఆన్ (హుఫ్ఫాజ్) కంఠస్తులకు మినహాయింపు ఇవ్వబడును.

**(4)** ప్రవేశ ఓత్సాహికులకు 3 ఆగస్టు 2015 తేదీన ఉ॥ 9 గం॥లకు జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో వ్రాత పరీక్ష నిర్వహించబడును. ఇందులో పవిత్ర ఖుర్ఆన్, హదీస్, ఇస్లాం, అహ్మదియ్యత్, ధార్మిక విషయములు, అరబ్బి, ఉర్దు, గణిత శాస్త్రము, అంగ్లము, జనరల్ నాలెడ్జ్ మొ॥ గురించి సంక్షిప్త ప్రశ్నలు ఇవ్వబడును. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్‌వ్యూ నిర్వహించబడును. అందులో పవిత్ర ఖుర్ఆన్ నాజిరహ్, ఉర్దు పుస్తకము, ఆంగ్ల పత్రిక చదివించబడి వినబడును. ఇంకా ధార్మిక విషయములు, జనరల్ నాలెడ్జ్, విద్యార్థుని ఆసక్తి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగబడును.

**(5)** ఇంటర్‌వ్యూలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నూర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించబడును. వైద్య పరీక్షలో సంతృప్తికర నివేదిక వచ్చిన ఔత్సాహికులకు జామిఅలో అహ్మదియ్యలో షరతులతో కూడిన ప్రవేశము కల్పించబడును. అనంతరం ఎప్పుడైనా విద్యార్థి జామిఅ అహ్మదియ్య విద్యాభ్యాస సమయములో అనాసక్తి, నిర్లక్ష్యము లేదా జామిఅ అహ్మదియ్య, హాస్టల్ నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించినచో అతన్ని జామిఅ నుండి తొలగించబడును.

**(6)** గౌ॥ అమీర్లు, అధ్యక్షులు, ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్ గార్లతో మనవి చేయునది ఏమనగా మంచి, నిపుణులైన విద్యావంతులు, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుటకు చురుకైన, ప్రతిభ గల, ధార్మిక సేవ చేయు ఉత్సాహము, సత్కార్య స్వభావము గల విద్యార్థులను ఎంపిక చేసి ప్రవేశ పాఠ్యాంశము ప్రకారము మంచిగా చదివించి నిర్ణీత తేదీన ఖాదియాన్‌కు పంపగలరు. **జమాకుముల్లాహు తాలా అహ్‌సనల్ జజా.**

**సంప్రదింపులకు ఫోన్ నంబర్లు:**

01872-500102, 09646934736, 09463324783

**సూచన:** ప్రవేశ పత్రములో ఔత్సాహిక విద్యార్థి తన టెలిఫోన్ నం. లేదా మొబైల్ ఫోన్ తప్పక వ్రాయవలెను. ఇటులనే తమ జమాఅత్ అధ్యక్షుల వారి టెలిపోన్ నం., మొబైల్ నం. కూడ వ్రాయవలెను.

(ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 3. Thursday, 05 JUL 2018 Issue No. 27**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలను ఇప్పుడు ప్రస్తావించెదము. వారి ప్రవక్తృత్వ ప్రకటనకు పూర్వము వారి జాతి వారిని " విశ్వసీయుడు" మరియు "సత్యవంతుడు" అని నామకరణం చేయుట వారి సద్గుణముల గూర్చి సామూహిక సాక్ష్యముగా నిలిచినది.

అవినీతి నిరూపణ కాని వారు ప్రపంచములో చాలా మంది ఉంటారు. కఠిన పరీక్షను ఎదుర్కొనే అవకాశము రాని వారు కూడ చాలా మంది ఉందురు. సామాన్య పరీక్షలు వారికి ఎదురైనప్పుడే వారి నిజాయితి తెలియవచ్చును. అయినకూడ వారి జాతి వారికి ఎలాంటి ఒక ప్రత్యేక నామమును బహూకరించదు. ఎందుకనగా ఒక ప్రత్యేక లక్షణములో ఇతరులందరిని మించి గుర్తింపు పొందినప్పుడే ఆ వ్యక్తిని ప్రజలు ప్రత్యేక నామముతో సత్కరించెదరు. యుద్ధములో పాల్గొను ప్రతి సైనికుడు తన ప్రాణమును ఫణంగా పెట్టును. కాని ఆంగ్ల జాతి తమ ప్రతి సైనికునికి విక్టోరియా క్రాస్‌ను ప్రదానము చేయదు. లేదా జర్మని జాతి తమ ప్రతి సైనికునికి అయిరన్ క్రాస్‌తో సన్మానించదు. ఫ్రాన్స్‌లో విద్యారంగములో ఆసక్తి కనబర్చువారు లక్షలాది మంది ఉందురు. కాని ప్రతి ఒక్కరికి లిజన్ ఆఫ్ ఆనర్ పట్టా లభించదు. కనుక ఒక వ్యక్తి " విశ్వనీయుడు" "సత్యవంతుడు" గా ఉండుటకు అతని ఉన్నతమునకు నిదర్శనము కాదు. కాని ఒక వ్యక్తికి జాతి మొత్తం " విశ్వనీయుడు" " సత్యవంతుడు" అను బిరుదు ప్రాదానం చేయుట సాధారణ విషయం కాదు. ప్రతి తరములో ఒక్కొక్కరికి " విశ్వనీయుడు" సత్యవంతుడు" అనే బిరుదు మక్కా ప్రజలు ఇచ్చినను ఆ బిరుదు పొందు వాడు గొప్ప వ్యక్తి అనబడును. కాని అరబ్ చరిత్ర సాక్ష్యముగా అరబ్ ప్రజలు ఏ తరములో ఎప్పుడు కూడ ఏ వ్యక్తికి ఈ బిరుదును ప్రదానం చేయడం జరుగలేదు. వందలాది సంవత్సరముల అరబ్ చరిత్రలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం మాత్రమే ఒక ఉదాహరణగా కనిపించెదరు. అరబ్ వాసులు వారికి " విశ్వసనీయుడు" " సత్యవంతుడు" అనే బిరుదులు ప్రదానం చేసిరి. అరబ్ వందలాది సం॥ల చరిత్రలో జాతిలోని ఒక్క వ్యక్తికి " విశ్వసనీయుడు" " సత్యవంతుడు" అనే బిరుదులు ప్రదానం చేయుట అతని విశ్వసనీయత, సత్యము ఈ రెండింటిలో వారి ఉదాహరణ మరో వ్యక్తిలో ఉన్నట్లు అరబ్‌లు చూడలేదు. సూక్ష్మ దృష్టిలో అరబ్బులు పేరు పొంది ఉండిరి. వారు నిరుపమాణమని తేల్చినది ప్రపంచములో నిశ్చయముగా సాటిలేనిదిగా భావించబడును.

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మికత మరియు శారీరక పవిత్రత.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎవ్వరిని దూషించేవారు కాదు. వృధా ప్రమాణములు చేయువారు కాదు. అరబ్‌లో నివసించు వారిలో ఇటువంటి ప్రవర్తన అరుదైన విషయమే. అరబ్బులు అలవాటుగా దుర్భాషలాడేవారని మేము అనలేము కాని నిస్సందేహముగా అలవాటుగా ప్రమాణములు చేసేవారని చెప్పవచ్చును. నేటి వరకు అరబ్‌లో అధికముగా ప్రమాణములు చేయు ఆచారము కొనసాగుచున్నది. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌ను అమితముగా గౌరవించడంతో అసందర్భముగా అతని పేరు ఉచ్చరించుటను ఎప్పుడు ఇష్టపడేవారు కాదు. పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేవారు. సదా దంతములను శుభ్రపరుచుకునేవారు. ఈ విషయమును గూర్చి గట్టిగా వారిట్లు ఆదేశించేవారు. ముస్లింలు ఇబ్బందులకు గురి అగుదురనే భయము నాకు లేనిచో ప్రతి ప్రార్థనకు ముందు దంతములను శుభ్రము చేయవలెనని నేను ఆదేశించేవాడిని.

**(మిష్కాత్ కితాబు త్తహారత్)**

భోజనము చేయుటకు ముందు కూడ చేతులను శుభ్రపర్చుకునేవారు. భోజనము తరువాత కూడ చేతులను శుభ్రపర్చుకొని పుక్కిలించేవారు. అంతేగాకా ఉడికిన పదార్థములను భుజించిన తరువాత పుక్కిరిల్లనిదే ప్రార్థనకు వెల్లుటను ఇష్టపడేవారు కాదు.

**(బుఖారి, కితాబుల్ అత్‌యమహ్)**

ముస్లిములు సమావేశమగు ఏకైక స్థలం మస్జిదులు. వాటి పరిశుభ్రత పట్ల వారు ప్రత్యేక శ్రద్ధ వహించేవారు. పరిశుభ్రమైన గాలిని పీల్చుకొనుటకు సమావేశములు జరుపు సమయంలో మస్జిద్‌లను శుభ్రపర్చి, వాటిని సుగంధపు పరిమళాలతో నింపాలని వారు (స) ముస్లిములను ప్రత్యేకముగా ఆదేశించేవారు.

దుర్వాసన గల పదార్తములు భుజించి మస్జిద్‌లకు రాకూడదని అనుచరులను వారు సదా అదేశించే వారు.

రహదారుల శుభ్రత గూర్చి వారు ప్రత్యేకముగా ఆదేశించేవారు. రహదారులలో ఏదేని హాని కర వస్తువులు గాని, రాళ్ళు, ఇబ్బందులకు గురి చేయు వస్తువులు కనిపించినచో వాటిని స్వయముగా వారే దూరం చేసేవారు. రహదరులను శుభ్రపరిచే వ్యక్తులతో అల్లాహ్ ఆనందపడునని అతనికి పుణ్యము చేకూర్చునని వారు (స) తెలుపేవారు.

రహదారులను మూసివేయుట, రోడ్లకు ఇరువైపుల కూర్చొనుట, బాటసారులకు ఇబ్బంది కలిగించే వస్తువులను పడవేయుట, దారిలో కాలకృత్యాలు తీర్చుకొనుట మొ॥ వాటిని అల్లాహ్ ఇష్టపడడని వారు తెలిపేవారు.

నీటి శుభ్రత పట్ల వారు ప్రత్యేక జాగరూకత కలిగి ఉండేవారు. నిలిచి ఉన్న నీటిలో ఎన్నడు మూత్ర విసర్జన చూయకూడదని తమ అనుచరులకు ఎల్లప్పుడు సూచించేవారు. నిలిచి ఉన్న నీటితో కాలకృత్యములను తీర్చుకొనుటను వారు కఠినముగా నివారించేవారు.

**(బుఖారి, కితాబుల్ వజూ)**

### 124 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz